జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 85 విశాఖపట్నం గురువారం 10, డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00

# ఏలూరులో పరిస్థితులపై సీఎం ఆరా

### అధికారులతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్

ఏలూరు (ప్రజాపాలన) : ఏలూరు అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్లనాని, జిల్లా కలెక్టర్ రేవు ముత్యాల రాజు, జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్డీవో పనబాక రచన, డీఎంహెచ్వో డాక్టర్ సునంద పాల్గొన్నారు. అలాగే నేషనల్ సెంటర్ ఫర్ డిసిస్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ) టీం సభ్యులు, పలు ప్రాంతాల నుంచి వైద్యనిపుణులు, సైంటిస్టులు వీడియో కాన్ఫరెన్స్కు హాజరు అయ్యారు. ఈ మేరకు ఏలూరులోని ప్రస్తుత పరిస్థితులపై సీఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే సాంపిల్స్ సేకరించిన ఎన్ఐఎన్ సైంటిస్టుల బృందంతో సీఎం జగన్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై త్వరగా నివేధిక ఇవ్వాలని కోరారు. శుక్రవారానికి ప్రాధమిక నివేదిక ఇస్తామని ఎన్ఐఎన్ సైంటిస్టులు తెలిపారు. ఈ రోజు ఏలూరులో పర్యటిస్తున్న కేంద్ర వైద్య నిపుణులతో సీఎం జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా టువంటి సాంపిల్స్ సేకరించారు, ప్రాధమికంగా ఇప్పటికే వచ్చి ఎయిమ్స్ నివేదిక గురించి చర్చించారు. ఇప్పటి వరకు అస్వస్థతతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి 585 మంది చేరగా.. 503 మంది ఆరోగ్యం నిలకడగా ఉండటంతో వైద్యులు డిశ్చార్జి చేశారు. ఇంకా 82 మందికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. 32 మందిని మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడ,గుంటూరు తరలించారు. కాగా ఏలూరులో అంతుచిక్కని అనారోగ్యం బారిన పడిన బాధితులకు అత్యున్నత వైద్య చికిత్స అందిస్తూనే కారణాలను గుర్తించేందుకు వివిధ రకాల నమూనాల విశ్లేషణ కొనసాగుతోంది. ఇక ఆస్పత్రులకు వస్తున్న బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. కోలుకుని ఇంటికి తిరిగి వెళ్లిపోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అదే విధంగా ఏలూరులో వింత వ్యాధికి గురై అస్వస్థతతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాసటగా నిలిచారు. అత్యుత్తమ వైద్య సదుపాయాలతోపాటు ఆరోగ్యశ్రీలో 3 రకాల చికిత్సలకు ప్యాకేజీ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఏలూరు టూటౌన్‌లో మంత్రి ఆళ్లనాని పర్యటిస్తున్నారు. అస్వస్థత ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. గుంటూరు, రాజమండ్రి నుంచి స్పెషలిస్టులను రప్పించామని తెలిపారు. ప్రస్తుతం 72 మంది చికిత్స పొందుతున్నారన్నారు. ఇతర ప్రాంతాల నుంచి నిపుణులను తీసుకువచ్చామని, వారి పర్యవేక్షణలో చికిత్స జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నేరుగా వచ్చి తమకు దిశానిర్దేశం ఇచ్చార ని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు రాజకీయ బురద జల్లేందుకు యత్నిస్తున్నారని మండిప్డారు.



చంద్రబాబు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. 'ఇలాంటి సమయంలో చంద్రబాబు నాయుడు వైఖరి అత్యంత దురదృష్టకరం. నీచ రాజకీయాలకు పాల్పడుతూ ఇంకా నీచమైన విమర్శలకు దిగుతున్నారు. కరోనా సమయంలో హైదరబాద్‌లో గోళు గిలుకుంటు కుర్చుని ముఖ్యమంత్రి ఏమి చేస్తున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి ఏమి చేస్తున్నారు అని మాట్లాడటం ప్రజలకు సేవలకందించే కార్యక్రమాలు అడుకునేవిధంగా ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులో ప్రజలకు సేవలందించే పనిలో నిమగ్నమై ఉంటే బ్లీచింగ్ పౌడర్ లో జగన్ మోహన్ రెడ్డి బందువు అవినీతి జరిగిందంటూ నీచమైన రాజకీయంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటనపై సలహాలు ఇవ్వలసింది పోయి ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత నిర్లక్ష్యం గా రాజకీయాలు చేస్తున్నారు. ఏలూరు వింత వ్యాధికి కారణలు ఏమిటనేదానిపై కేంద్ర బృందాలు నిమగ్నమయ్యాయి. ఇప్పటికే సాంపిల్స్ సేకరించారు. వాటిపైన అధ్యయనం చేసి నివేదికలు ఇవ్వనున్నారు. చంద్రబాబు నాయుడికి ఎన్నిసార్లు చెప్పిన చేవిటి వాడి ముందు శంకం ఊదినట్లే. ఇంకా ఆయన వ్యాఖ్యలు మేము పట్టించుకోము. మేము ఇంత చర్యలు తీసుకుంటు శానిటేషన్ పనులు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటే ఈ రోజు చంద్రబాబు పనికిమాలిన లేఖ రాశారు. త్రాగునీరు,డ్రైనేజి వ్యవస్థ క్షేత్ర స్ధాయిలో పరిశీలిస్తున్నాం. ఈ రోజు ఉదయమే చంద్రబాబు కు మేలుకువ వచ్చింది. ఆయన పుత్రరత్నం పంపించారు, ఆయన వచ్చి పైపై పరామర్శలు చేసి హైదరాబాద్ వెళ్లి కూర్చున్నారు. ఇప్పుడు నిద్రలేచి కేసులు తగ్గుముఖం పట్టడంతో కాబట్టి ఏదో విధంగా అడుకోవాలని నీచ రాజకీయాలకు అంతులేదు. చంద్రబాబు విమర్శలపై ప్రజలు మండిపడుతున్నారు. ఏలూరులో కేసులు తగ్గుముఖం పడుతున్నాయి, ఎవరూ ఆందోళన చెందనవసరం లేదు.' అని స్పష్టం చేశారు.

# 3రిజర్వాయర్లకు శంకుస్థాపన చేసిన సీఎం

అనంతపురం (ప్రజాపాలన) : రాప్తాడు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్ల నిర్మాణానికి బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు వైఎస్సార్ అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుగా నామకరణం చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామంవద్ద ఏర్పాటు చేసిన పైలాన్, మూడు రిజర్వాయర్ల భూమి పూజ పనులకు సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో కొత్తగా 3 రిజర్వాయర్లను నిర్మిస్తున్నాం. అదనంగా 3.3 టీఎంసీల కెపాసిటీ పెంచాం. హంద్రీనీవా ద్వారా సాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వాలు కేవలం ఎన్నికల ముందు వాగ్ధానాలు ఇచ్చాయి. హంద్రీనీవా నుంచి పేరూరు డ్యాం కు నీరు తరలించేందుకు 803 కోట్లతో టీడీపీ అంచనాలు వేసింది. అదే డబ్బుతో మేము నాలుగు రిజర్వాయర్లు అదనంగా నిర్మించి పేరూరు డ్యాంకు నీరందిస్తున్నాం. 75,000 ఎకరాలకు సాగునీరు, చాలా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నాం. ప్రాజెక్టు కాస్ట్ పెంచకుండా ఎక్కువ లబ్ధి చేకూరుస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టుల్లో టీడీపీ దోపిడీ చేసింది. టీడీపీ పాలనలో లంచాలు ఏస్థాయిలో ఉన్నాయో దీన్ని బట్టి తెలుస్తోంది. పేరూరు డ్యాం, ఇతర నాలుగు రిజర్వాయర్ల పరిధిలోని 75,000 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. ప్రతి గ్రామంలో జనతా బజార్లు తెస్తాం. రానున్న రోజుల్లో గ్రామాల రూపురేఖలు మార్చబోతున్నాం' అని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుతో పాటు ఎంపీలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



### సీఎం జగన్‌కు రైతు ప్రయోజనాలే ముఖ్యం: తోపుదుర్తి

రాప్తాడు నియోజకవర్గంలో మూడు రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. హంద్రీనీవా నుంచి పేరూరుకు నీరిస్తామని వైఎస్సార్ హామీ ఇచ్చారు. రాప్తాడు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరందిస్తామని పాదయాత్ర సందర్భంగా వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తున్న సీఎం జగన్‌కు ధన్యవాదాలు. పేరూరు డ్యాం సహా నాలుగు రిజర్వాయర్లకు నీరివ్వటం వల్ల మా ప్రాంతంలో కరవు పోతుంది. పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన వారిని వెనక్కి రప్పించాలి. సాగునీటి ప్రాజెక్టుల్లో టీడీపీ నేతలు దోపిడీకి పాల్పడ్డారు. సీఎం జగన్‌కు రైతు ప్రయోజనాలే ముఖ్యం. జగన్‌కు జిల్లా రైతులు జీవితాంతం రుణపడి ఉంటారు' అని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, రాప్తాడు నియోజకవర్గానికి ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న అప్పర్ పెన్నార్ డ్యాం (పేరూరు డ్యాం) దశాబ్దాలుగా నీటి చుక్క లేక బోసిపోయింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టుకు నీటిని అందించేందుకు రూ.810 కోట్లు మంజూరయ్యాయి. అయితే పనులు ముందుకు సాగలేదు. కేటాయించిన నిధులు దుర్వినియోగమయ్యాయి.




# ఏపీ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం

తాడేపల్లి (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. బుధవారం సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం చేసుకున్నట్లు ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. 'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష'లో భాగంగా సర్వే ఆఫ్ ఇండియాతో ఎంవోయూ కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సర్వే ఆఫ్ ఇండియాతో ఈ ఒప్పందం జరిగింది. అనంతరం 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం' పై కలెక్టర్లతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. సర్వే ఆఫ్ ఇండియాతో అవగాహన ఒప్పందం చేసుకోవటం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయే కార్యక్రమం అన్నారు. ఏపీ ప్రభుత్వం, సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి సమగ్ర సర్వే చేస్తుందని, దేశంలో తొలిసారిగా ఇంత పెద్దస్థాయిలో సర్వే చేస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలం, పొలం, స్థిరాస్తులపై ఒక టైటిల్ ఇచ్చిన తర్వాత రెండేళ్ల పాటు అబ్జర్వేషన్‌లో అదే గ్రామ సచివాలయంలో పెడతామని వెల్లడించారు. ఆ టైటిల్ మీద ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని చెబుతున్నామని తెలిపారు. రెండేళ్ల తర్వాత టైటిల్‌కు శాశ్వత భూహక్కు లభించండతోపాటు టైటిల్ ఖరారు చేస్తుందన్నారు. ఆ తర్వాత ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రభుత్వమే బాధ్యత తీసుకుని పరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఈ సర్వే వందేళ్ల తర్వాత జరుగుతోందని, ఈ వందేళ్లలో సబ్‌డివిజన్లు, పంపకాలు క్షేత్రస్థాయిలో నమోదుకాని పరిస్థితి ఉందన్నారు. వాటన్నింటినీ రికార్డుల్లోకి ఎక్కించి, రాళ్లు కూడా వేస్తామని చెప్పారు. తర్వాత యూనిక్ ఐడెంటింటీ నంబర్‌తో కార్డు కూడా ఇస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే కార్డులో క్యూర్‌ఆర్ కోడ్ ఉంటుందని, హార్డ్‌కాపీ కూడా ఇస్తారని సీఎం జగన్ తెలిపారు. ల్యాండ్ పార్సిళ్లు, మ్యాపులు కూడా గ్రామంలో అందుబాటులో ఉంచుతామని, రికార్డులన్నింటినీ కూడా డిజిటలైజేషన్ చేస్తామని పేర్కొన్నారు. విలేజ్ హాబిటేషన్స్, టైన్స్‌కు సంబంధించిన మ్యాపులు కూడా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ సర్వే రికార్డులు ఉంటాయని తెలిపారు. రిజిస్ట్రేషన్, రెవిన్యూ సేవలు అందుబాటులోకి వస్తాయని, ఇంటిగ్రేటెడ్ రెవిన్యూ సర్వీసులు, రిజిస్ట్రేషన్‌తో పాటు అందుబాటలోకి గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎక్కడా కూడా ఇంత పెద్ద స్థాయిలో సర్వే ఎప్పుడూ జరగలేదని సీఎం వైఎస్ జగన్ అన్నారు. గ్రామాల్లో తరతరాలుగా పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలు తీరిపోతాయని తెలిపారు. భూ వివాదాలు సమసిపోయి గ్రామాల్లో మంచి వాతావరణం ఏర్పడుతుందని, న్యాయమైన చట్టబద్ధమైన హక్కులు లభిస్తాయని సీఎం జగన్ తెలిపారు. కుటుంబాలు, వారి వారసులకు మంచి వ్యవస్థ అందుబాటులోకి వస్తుందన్నారు. ఇలా మంచి కార్యక్రమానికి మనం శ్రీకారం చుడుతున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం, సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి 70 బేస్ స్టేషన్లు పెడుతున్నామని, సర్వే ఆఫ్ ఇండియా నెట్‌వర్క్‌లో ఇవి భాగం అవుతాయని వెల్లడించారు. కచ్చితమైన కొలతలు ఉంటాయని, ఎర్రర్ అత్యంత సూక్ష్మ స్థాయిలో రెండు సెంటీ మీటర్లకు అటు ఇటుగా ఉంటుందని అన్నారు. అత్యాధునిక సదుపాయాలు, కార్స్ టెక్నాలజీ, డ్రోన్లు, రోవర్లు వాడుతుమని చెప్పారు. 1.26 లక్షల చదరపు కిలోమీటర్లు సర్వే చేస్తున్నారని తెలిపారు. 5వేల రెవిన్యూ గ్రామాల్లో ఈ సర్వే మొదటి విడత డిసెంబర్ 21న ప్రారంభమై.. జులై 2021 వరకూ కొనసాగుతుందన్నారు. ఆగస్టు 2021 నుంచి 6500 రెవిన్యూ గ్రామాల్లో రెండో విడత ప్రారంభమై.. 2022 ఏప్రిల్ వరకూ కొనసాగుతుందని చెప్పారు. మిగిలిన గ్రామాల్లో జులై 2022 నుంచి జనవరి 2023 వరకూ కొనసాగి అప్పటితో సర్వే పూర్తవుతుందన్నారు. మొదటి విడత పూర్తైన తర్వాత రెండో విడత ప్రారంభం అయ్యేలోపే సంబంధిత గ్రామ సచివాలయాలను సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులుగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివాదాలు పరిష్కరించడానికి అదే సమయంలో మొబైల్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

660 మొబైల్ మెజిస్ట్రేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తామని, అందుకోసం 14వేల సర్వేయర్లను ప్రభుత్వం నియమించిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వీళ్లు ఉంటారని, వీరందరికీ కూడా శిక్షణ జరుగుతోందన్నారు. 9400 మంది ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. జనవరి 26 వరకు మిగిలిన వారికి ట్రైనింగ్ పూర్తవుతుందని తెలిపారు. వీటన్నింటినీ కలెక్టర్లు దగ్గరుండి చూసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు. ట్యాండ్ టైటిలింగ్ అథారిటీని రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని, సర్వే సన్నద్ధతపై కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు సాగాలన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్స్‌ను కూడా రిటైర్డ్ న్యాయమూర్తులతో ఏర్పాటు చేయాలని సూచించారు. వీటిని వెంటనే ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు. డ్రోన్స్ ద్వారా సర్వే మొదలుపెట్టే సమయానికి గ్రామాల సరిహద్దులు, వాటి మార్కింగ్స్‌ను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి మండలంలో ఒక డ్రోన్ టీం, డాటా ప్రాసెసింగ్, రీ సర్వే టీంల ఏర్పాటుపై కలెక్టర్లు దృష్టి పెట్టాలని సీఎం జగన్ సూచించారు. సర్వే వల్ల జరిగే మంచి ఏంటి ఏమిటి? లాభాలు ఏంటన్న దానిపై ప్రతి ఒక్కరికీ చెప్పాల్సిన అవసరం ఉందని, ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. పూర్తిగా ప్రజల్లో అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. గ్రామ, వార్డు వాలంటీర్ల సహాయంతో ప్రతి ఒక్కరికీ తెలిసేలా చేయండని సీఎం జగన్ కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభం అయ్యిందని, దాన్ని సమర్ధవంతంగా చేసేలా చూడాలని, డిసెంబర్ 14 నుంచి 19 వరకూ గ్రామ సభలు కూడా నిర్వహించాలని ఆయన కలెక్టర్లకు సూచించారు. వారికి కావాల్సిన వ్యక్తి ముఖ్యమంత్రి కాలేదన్న బాధతో ఎల్లోమీడియా సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ పథకం ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసి, సమర్ధవంతంగా ముందుకు సాగేలా చూడాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా లెఫ్టినెంట్ జనరల్ గిరిష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ సర్వే కార్యక్రమంలో తమను భాగస్వాములను చేయడం చాలా గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. దేశంలోనే ఇలాంటి సర్వే చేపట్టడం తొలిసారని చెప్పారు. ఏపీ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఐదు నిమిషాల్లోనే కొలిచి ల్యాండు రికార్డులు వస్తాయని తెలిపారు. 2-3 సెంటీమీటర్ల అటు ఇటుగా కచ్చితత్వం ఉంటుందని పేర్కొన్నారు. సమగ్ర సర్వే అన్నది దార్శనికతతో కూడిన కార్యక్రమం అని తెలిపారు. ప్రపంచంలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడుతున్నామని, వందేళ్ల తర్వాత మళ్లీ ప్రస్తుతం సమగ్ర సర్వే జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, సీఎస్ నీలం సాహ్ని, సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, లెఫ్టినెంట్ జనరల్ గిరిష్ కుమార్, వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలు వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరయ్యారు.

## గ్రాండ్ సెమి క్రిస్మస్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జాన్ బెన్నీ లింగం



గుడ్లవల్లేరు, ప్రజాపాలన : ఈరోజు గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలంలో అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ గ్రాండ్ సెమి క్రిస్మస్ ఆరాధన పోస్టర్స్ ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన గుడ్లవల్లేరులోని స్టేట్ బ్యాంక్ ఎదురుగానున్న కాకాని బ్రదర్స్ వారి ఆవరణములో సాయంత్రం ఐదు గంటలకు సెమి క్రిస్మస్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని ముఖ్య అతిథిగా గౌరవ ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు (నాని) వర్తమానికులుగా పాస్టర్ వి పరిశుద్ధ రావు , పాస్టర్ బి కిరణ్ పాల్ ,సువార్త గాయకులు ప్రముఖ సువార్త సంగీత రచయిత దర్శకులు ఏ ఆర్ స్టీవెన్ సన్ విచ్చేయుచున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సెక్రటరీ ముత్యాల జయరాజు మండల అధ్యక్షులు విజయ రాజు, వి మోషే, కంటే జయ రాజు, జయబాబు, ఇమ్మానియేల్ ప్రభాకర్ ,ఫ్రాన్సిస్ ,అంద్రెయా తదితరులు పాల్గొన్నారు.

## విద్య అన్ని వర్గాలకు అందాలి: దేవినేని అవినాష్



విజయవాడ, ప్రజాపాలన : తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్, కరెన్సీ నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న 'మహిత స్కూల్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజయవాడ వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ఈ విద్యాలయం ద్వారా అనేకమంది విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యను సైతం ప్రైవేటుపరం చేస్తున్న ఈ రోజుల్లో సామాజికంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిత స్కూల్ పాఠశాల నిర్వాహకులకు సమాజానికి మరింతసేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిత పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి సతీమణి వైయస్.భారతి పుట్టినరోజు వేడుకలు



చీరాల(ఒంగోలు) : వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆదేశాల మేరకు, చీరాల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా యాతం క్రాంతి అధ్యక్షతన, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి వదినమ్మ పుట్టినరోజు వేడుకలు, చీరాలలోని వైయస్సార్ సిపి పార్టీ ఆఫీసులో సోషల్ మీడియా విద్యార్థుల ద్వారా ఈ కార్యక్రమాన్ని కేక్ కటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. కేక్ కటింగ్ కి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి యువజన నాయకుడు యాతం మేరీ బాబు, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సౌమ్య



నందిగామడిసెంబర్8ప్రజాపాలన: మండలపరిధిలో అడవిరావులపాడు గ్రామంలో పసుపు చైతన్యం కార్యక్రమంలో భాగంగా రైతులు, గ్రామస్తులు,దేశం నా యకులు మరియు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్యతో కలిసి దెబ్బతిన్న పంట పొలా లను మాజీ మంత్రివర్యులు ఉమామహేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిసిఐ తో ఎందుకు పత్తి కొనిపించలేకపోతుందనిప్రశ్నించారు. ధాన్యం 75కి లోల బస్తాకు రూ472 లు దోపిడీ జరుగుతుంద న్నా రు. సౌమ్య మాట్లాడుతూఇన్సూరెన్స్ కట్టకుండా ప్రభు త్వం మొద్దునిద్రపోయి రైతులను గాలికొదిలేసిందని దుయ్యబట్టారు. పండించిన పంటకు కనీస మద్దతు ధరకు చట్టభద్రత లేకుపోతే రైతు బతికే పరిస్థితి లేదన్నారు పార్లమెంటులో తెదేపా సవరణలను చెప్తే, వై సిపి బిల్లుకు మద్దతు ప్రకటించిందన్నారురైతులు చే స్తున్న ఆందోళనలపై ప్రభుత్వ వైఖరేంటో ముఖ్యమం త్రి జగన్ సమాధానం చెప్పాలనిడిమాండ్ చేశారు.

## వైయస్ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైయస్.భారతమ్మ జన్మదిన వేడుకలు

### మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలి పిన ఎమ్మెల్యే డా"మొండితోక.జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్8 ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి సతీమణి వై యస్.భారతమ్మ జన్మదినం సందర్భంగా నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకులతో క లిసి ఎమ్మెల్యే డా"మొండితోక.జగన్ మోహన్ రావు పాల్గొని కేక్ కట్ చేసి ,వైయస్ భారతమ్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ నిజాయితీ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఎన్ని కష్టాలైనా ఎదిరించి విజయం సాధి స్తామని నేటి మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలిచిన వై యస్.భారతమ్మ గారి జన్మదిన వేడుకలు జరుపుకోవ డం సంతోషంగా ఉందన్నారు. ఉన్నత విద్యావంతురాలైన వైయస్.భారతమ్మ రాష్ట్రంలోని ఒక పెద్ద రాజకీ య కుటుంబానికి కోడలు అయి ఉండి కూడా ఒక సా మాన్య మహిళగా ఆమె ఎంతో నేర్పుతో అన్ని విష యాలలోనూ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తూ ,ఆ కుటుంబం కష్టకాలంలో ఉన్నప్పుడు అన్నీ తానై ముందుకు నడుపుతూ ప్రజా సేవ చేసిన వైయ స్.భారతమ్మ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ భారతి జన్మదిన వేడుకలు





చల్లపల్లి (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి గ్రూప్స్ ఛైర్ పర్సన్ సాక్షి దినపత్రిక అధినేత్రి వైఎస్.భారతీరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఉదయం చల్లపల్లిలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి వైఎస్సార్సీపీ జిల్లా బీసీ నాయకుడు హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రాజులపాటి శివప్రసాద్ ,రాజులపాటి కళ్యాణి, ఆధ్వర్యంలో స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులుకు వికలాంగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు అనంతరం చల్లపల్లి పార్టీ కార్యాలయంలో జడ్పిటిసి అభ్యర్థిని రాజులపాటి కళ్యాణి 30 మంది మహిళ ముత్తయిదువులకు చీరలు పంపిణీ చేశారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి మోపిదేవి ద్వారకానాథ్ ,ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం,మండల ప్రధాన కార్యదర్శి కేశనకుర్తి శరత్ బాబు,రైతు నాయకులు మల్లంపాటి సీతారామయ్య,మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్ గఫార్,సోషల్ మీడియా కన్వీనర్ కస్తూరి విజయ్,లంక రాజు,అల్లంశెట్టి మధు,యడ్ల జగదీష్,బాషా,గయాజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ప్రజా పక్షాల భారత్ బంద్ విజయవంతం



ప్రజాపాలన పొన్నూరు : కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక వ్యవసాయ బిల్లును నిరసిస్తూ రైతు సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు పొన్నూరు లో మంగళవారం సీపీ ఎం సిపిఐ, తెలుగుదేశం కాంగ్రెస్ ఇతర అఖిల పక్షాలు నిర్వహించిన భారత్ బంద్ విజయవంతంగా ప్రశాంతంగా జరిగింది. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ,సీపీఐ, జై భీం,కాంగ్రెసు పార్టీలు కూడా మద్ధతు తెలుపుతూ బంద్ లో పాల్గొన్నాయి. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పోస్టాఫీసులు,బ్యాంకులు ఇతర కార్యాలయాలను మూసివేయించారు. ఆర్టీసీ బస్సులు డిపోకు పరిమితమయ్యాయి. పాఠశాలలు, హోటళ్లు మూత పడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక ఐలాండ్ బంద్ నిర్వాహకులు తో జరిగిన సభలో సీపీఎం నాయకుడు పొత్తూరి రాజేంద్ర మాట్లాడుతూ ఢిల్లీలో కోట్లాదిమంది రైతులు ప్రభుత్వాన్ని పోలీసులను ఎదిరించిన తీరు ప్రపంచంలో నే ఒక నూతన అధ్యాయానికి తెర తీసిందన్నారు. న్యాయవాది షేక్ బాజీ సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం నాయకులు బోనిగల ప్రభుదాసు ,నిమ్మకూరి రమేష్ ,మారి సెల్వరాజ్ ,గరిక పాటి ఆంటోనీ ,రామ బ్రహ్మాచారి తెదేపా నాయకులు బొర్రురామారావు, నన్నపనేని ప్రభాకరరావు,మాదాల వెంకటేశ్వరరావు, కాంగ్రెసు నాయకుడు జక్కా శ్రీనివాసరావు, ముస్లిం లీగ్ నాయకులు అల్తాఫ్,జయభీమ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరలక్ష్మి,సీపీఐ ఎం ఎల్ నాయకులు గోగినేని పరశురామయ్య, తదితరులు ప్రసంగించారు.

## పంచారామాల పోస్ట్ కార్డు ఆవిష్కరించిన మంత్రి వెల్లంపల్లి



విజయవాడ ,ప్రజాపాలన: ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ మరియు పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తపాలాశాఖ ప్రత్యేక కవర్లను, పోస్ట్ కార్డులను విడుదల చేస్తుంది. ఇందులో భాగంగా బుధవారం బ్రాహ్మణ వీధి దేవదాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలోని ప్రసిద్ధ పంచరామాల అనగా అమరారామం (అమరావతి), సోమారామం, భీమవరం), క్షీరారామం(పాలకొల్లు) దాక్షారామం మరియు కుమారారామం(సామర్లకోట) ముద్రించిన ఐదు పోస్ట్ కార్డులను మంత్రి అవిష్కరించారు. అదే విధంగా ఈ సమయానీకి ఐదు పుణ్యక్షేత్రాలల్లో ప్రత్యేక పోస్ట్ కార్డులను సంబంధిత దేవస్థానము లందు ఆయా పోస్టల్ శాఖ వారు విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలు, దేవాలయాలపై పోస్టు కార్డులు ప్రింట్ చేయడం సంతోషకరం,పోస్టల్ వారు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ముత్యాల వేంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మాగాంధీ 150వ జన్మదినం సందర్భంగా ఏపిలో ఐదు ప్రాంతాలపై పోస్టు కవర్లు రిలీజ్ చేసాం అన్నారు. అదే విధంగా చారిత్రక ఘట్టాలను డాక్యుమెంట్ చేయడానికి ఫిలాటి అనేది ఒక సాధనం అన్నారు. విజయనగరం శిరిమానోత్సవం పైన కూడా స్పెషల్ కవర్ విడదల చేయడం జరిగిందన్నారు. పంచారామాలకు, సనాతన ఆంధ్ర చరిత్ర కు విడదీయరాని సంబంధం ఉందన్నారు. అమరావతి అతి పురాతన ఆంధ్ర బౌద్ధ సంస్కృతి కి ప్రతీక గా 2వ శతాబ్దం లోను, ఇతర పంచారా మాలు చాళుక్యరాజు భీముడు చేత 9వ శతాబ్ది లోను నిర్మించారని తెలిపారు. పవిత్ర కార్తీకమాసమునందు ఈ పంచారామాలను ఒకే రోజు దర్శించుకునే ఆనవాయితి ఆంధ్రప్రదేశ్ లో చాలాకాలం నుంచి వున్నది. దీనిని ప్రతిబింబిస్తూ ఈ పోస్ట్ కార్డ్స్ ను మంత్రి గారి చేత అవిష్కరించడం జరిగిందన్నారు. విజయవాడ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీమతి. టి.యం. శ్రీలత మాట్లాడుతూ, విజయవాడ పోస్టల్ రీజియన్ అనేక ప్రత్యేక కార్యక్రమాలద్వారా విద్యార్థులకు, విద్యార్థుల తలిదండ్రులకు బాగా చేరువైనది. ఫిలా టెలి స్టాంపుల సేకరణను మరింత పెంపొందిం చేందుకు అనేక విద్యాసంస్థలలో విద్యార్థుల ద్వారా ఫిలా టెలి డిపాజిట్ అక్కౌంట్లను తెరచి ప్రజలలో ఫిలాటెలిపై అవగాహనను పెంచారు. ఈమధ్యనే ఆంధ్రప్రదేశ్ పోస్టల్ శాఖ వారు కొండపల్లి బొమ్మల మీద మరియు ఏటికొప్పాక బొమ్మలమీద ప్రత్యేకమైన పోస్ట్ కార్డులను "టీస్ ఆఫ్ ఇండియా" పేరుతో విడుదలచేసిందన్నారు. ఈ ముద్రించిన పోస్ట్ కార్డులను ఈ రోజు నుండి పంచారామాలలోనూ, తపాలా శాఖ లలోనూ, ఫిలాటెలి బ్యూరో లలోనూ పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో విజయవాడ రీజియన్ పోస్టల్ డైరెక్టర్ యస్. రంగనాథన్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ జనరల్ కె.వి.ఎల్.ఎన్. మూర్తి, విజయవాడ పోస్టల్ సూపరింటెండెంట్ కందుల సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాహన కాలుష్య తనిఖీ వాహనాలపై ఆర్టీఏ అధికారుల తనిఖీలు

- వాహన కాలుష్య పరీక్ష కేంద్రాలు ఈనెల 31లోపు లోపాలను సరిజేసుకోవాలి
- నాణ్యతా ప్రమాణాలు చూడని కాలుష్య పరీక్ష కేంద్రాల గుర్తింపు రద్దు చేస్తాం: డిటీసీ



విజయవాడ (ప్రజాపాలన) : వాహన కాలుష్య తనిఖీలలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తనిఖీలు చేపట్టకుండానే కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నరన్న నైపద్యంలో వాహన కాలుష్య పరీక్ష వాహనాలపై తనిఖీలను చేపట్టడం జరిగిందని డిటిసి యం పురేంద్ర తెలియజేసారు. స్థానిక బందరు రోడ్డులోని స్వరాజ్య మైదానం ప్రాంగణంలో బుధవారంనాడు డిటిసి యం పురేంద్ర వాహన కాలుష్య తనిఖీ మొబైల్ వాహనాలపై తనిఖీలను చేపట్టారు. అనంతరం మొబైల్ వాహనాల ద్వారా వాహన కాలుష్య తనిఖీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు నిబంధనలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. డిటీసీ యం పురేంద్ర మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వాహనాలకు కాలుష్య తనిఖీలను చేపట్టకుండానే ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తున్నారని, వాహన కాలుష్య పరీక్ష కేంద్రాలపై అందుతున్న ఫిర్యాదుల మేరకు రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న కాలుష్య పరీక్ష కేంద్రాలపై తనిఖీలను చేపట్టామని ఆయన తెలిపారు. మార్స్, నేటెల్, ఏవిల్ కంపెనీలకు సంబంధించిన మిషన్ సర్వీస్ ఇంజనీర్ల సహకారంతో కాలుష్య తనిఖీ వాహనాలకు పరీక్షలు చేపట్టి లోపలను గుర్తించడం జరిగిందన్నారు. లోపలున్న వాహన కాలుష్య తనిఖీ కేంద్రాలు ఈ నెల 31లోపు లోపాలను సరిచేయించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 60 వాహన కాలుష్య తనిఖీ కేంద్రాలకు అనుమతులుఇవ్వడం జరిగిందని, వీటిలో మొబైల్ వాన్ ద్వారా 50, స్టేషనరీ ద్వారా 10 మొత్తం 60 వరకు వాహన కాలుష్య పరీక్షలు కేంద్రాలు ఉన్నాయన్నారు. వాహన చట్టంలో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా వాహన కాలుష్య తనిఖీ చేసి కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం జారీ చేయవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కొత్త వాహనాలతో పాటు, కాలం చెల్లిన వాహనాలు సైతం రోడ్లపై తిరగడంతో పాత వాహనాలు నుండి వెలువడే ప్రమాదకరమైన కాలుష్య కారక పదార్థాల వలన ఆనారోగ్యాలకు కారణాలవుతున్నాయన్నారు. ఇలాంటి వాహనాలకు కొంతమంది నిర్వాహకులు కాలుష్య తనిఖీలలో ఏలాంటి నాణ్యత ప్రమాణాలు చూడకుండా డబ్బులు ఆశించి ఉత్తుత్తి తనిఖీలను చేపట్టి కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తున్నారన్నారు. నాణ్యత ప్రమాణాలకు మించి పొగ ఎక్కువ వచ్చినా కూడా మొబైల్ వాన్ నిర్వాహకులు తక్కువ శాతం కంప్యూటర్లో నమోదు చేసి క్షణాల మీద ప్రింట్ తీసి ధ్రువీకరణ పత్రాలను ఇచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. అటువంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. వాహనాల నుండి వెలువడే పొగ సాంద్రత దానిలోని కాలుష్య కారక పదార్థాలను నిర్ధారించి, ఎంత మోతాదులో పొగ సాంద్రత బయటకు విడుదల అవుతుందో ఆ మేరకు ధ్రువీకరణ పత్రాలను అందజేయాలన్నారు. వాహన కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం పూర్తి పారదర్శకంగా పరీక్షలు చేపట్టిన తర్వాత మాత్రమే వాహనదారులకు అందజేయాలన్నారు. కాలుష్య తనిఖీలకు తీసుకోవలసిన చార్జీల కంటే అక్రమ వసూళ్లకు పాల్పడి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేదేలేదని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాలుష్య తనిఖీ కేంద్రాల అనుమతిని కూడా రద్దు చేస్తామన్నారు. మోటార్ వాహన చట్టం రూపొందించిన ప్రమాణాలకు అనుగుణంగా వాహన కాలుష్య తనిఖీలు చేపట్టాలన్నారు. గతనెలలో చేసిన వాహనాల కాలుష్య తనిఖీ రికార్డులను ప్రతినెల 5 తారీఖులోపు ఆర్టీఏ కార్యాలయాల్లో చూపించాలన్నారు. జనవరి మొదటివారం నుండి వీటిపై జిల్లా వ్యాప్తంగా నిఘాలను ముమ్మరం చేస్తామన్నారు. వాహనాల తనిఖీలలో డిటిసి పురేంద్రతో పాటుగా ఆర్టీవో రాంప్రసాద్ మోటార్ వాహన తనిఖీ అధికారులు జి సంజయ్ కుమార్, జి నాగమురళి, ఆర్ ప్రవీణ్, కె ఎస్ ఎన్ ప్రసాద్, కార్యాలయ పరిపాలన అధికారి సిహెచ్ శ్రీనివాసరావు ఉన్నారు.

## ఏలూరు శాంపిల్స్ భయానకం- విస్తుపోతున్న డాక్టర్లు- బయటపడుతున్న నిజాలు

ప్రజాపాలన: ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో అంతుపట్టని వ్యాధికి గల కారణాలు క్రమంగా బయటికి వస్తున్నాయి. వింతవ్యాధికి గల కారణాలను తేల్చేందుకు పంపుతున్న శాంపిల్స్‌ను పరీక్షిస్తున్న డాక్టర్లు విస్తుపోతున్నారు. అసలు ఇలాంటి పరిస్థితుల్లో జనం అక్కడ ఎలా బతుకుతున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అంతా ఊహించినట్లుగానే నీటి కాలుష్యమే ఈ వింతవ్యాధికి కారణమని నిర్ధారణ అవుతుండగా... ఇందులో క్రిమిసంహారకాల శాతం కొన్ని వేల రెట్లు అధికంగా ఉన్నట్లు తేలడం విభ్రాంతికి గురిచేస్తోంది. వ్యవసాయం పేరుతో స్థానికంగా విచ్చలవిడిగా సాగుతున్న పురుగుమందుల వాడకమే దీని వెనుక ఉన్నట్లు స్పష్టమవుతోంది.

### ఏలూరు వింతవ్యాధి శాంపిల్స్ భయానకం

ఏలూరులో తాజాగా బయటపడిన వింతవ్యాధికి గల కారణాలను వెలికితీసేందుకు ఎయిమ్స్, డబ్లూహెచ్‌వో, సీసీఎంబీ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ముందుగా రోగుల శరీరాల నుంచి సేకరించిన శాంపిల్స్ పరీక్షించినప్పుడు వాటిలో సీసం, నికెల్ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు, ఇప్పుడు నీటి నమూనాలను పరీక్షిస్తే మరిన్ని విభ్రాంతికర వాస్తవాలు బయటికొచ్చాయి. నీరు ఎన్నడూ లేనంత దారుణంగా కలుషితమైందని, వైరస్ ఆనవాళ్లు లేకపోయినా పురుగుమందుల అవశేషాలు మాత్రం వేల రెట్లు అధికంగా ఉన్నాయని నిర్ధారణ అవుతోంది. దీంతో వీటిని మరింత లోతుగా పరీక్షించేందుకు డాక్టర్లు సిద్ధమవుతున్నారు.

### దారుణంగా కృష్ణా, గోదావరి నీరు..

ఏలూరుకు కృష్ణా, గోదావరి నదుల నుంచి నీళ్లు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాలకు కృష్ణా కాలువ నీరు, మరికొన్ని ప్రాంతాలకు గోదావరి నీళ్లను తాగునీరుగా మార్చి అందిస్తున్నారు. ఈ రెండు నదుల నీళ్ల నుంచి సేకరించిన శాంపిల్స్‌లోనూ క్రిమిసంహారకాలు వేల రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది. వీటిలో కలుపుమొక్కల నివారణకు వాడే మందులతో పాటు దోమలు, ఈగలు, బొద్దింకల నివారణకు వాడేవి, పంటల్లో చీడపీడల నివారణకు వాడే అలాక్లోర్, ఓపీ-డీడీటీ, పీపీ-డీడీఈ వంటి ప్రమాదకర రసాయనాలు ఈ నీళ్లలో ఉన్నట్లు తేలింది. కృష్ణా, గోదావరి కాలువల్లో అలాక్లార్ లీటర్‌కు సగటున 10 మిల్లీ గ్రాములకు పైగా ఉండగా.. పెన్షన్ లైన్ నీళ్లలో అలాక్లోర్ 14 మి.గ్రాములు, ఓపీ-డీడీటీ 15 మిల్లీగ్రాములు, జేపీ కాలనీలో పీపీ-డీడీఈ 14 మిల్లీగ్రాములు, ఓపీ-డీడీటీ 15 మిల్లీ గ్రాములు, గాంధీ కాలనీలో ఓపీ-డీడీడీ 14 మిల్లీగ్రాములు, పీపీ-డీడీడీ 15 మిల్లీగ్రాములు, రామచంద్రరావుపేటలో అలాక్లోర్ 10 మిల్లీగ్రాములు, ఓపీ-డీడీఈ 13.37 మిల్లీగ్రాములున్నట్లు తేలింది.

### 17 వేల రెట్లు ఎక్కువగా రసాయనాలు..

ఏలూరు కృష్ణా కాలువ నుంచి సేకరించిన నీటి నమూనాల్లో మెథాక్లీక్లోర్ ఏకంగా 17 వేల640 రెట్లు ఎక్కువగా ఉందని డాక్టర్లు తేల్చారు. తాగునీటిలో ఈ రసాయనం అసలు ఉండకూడదు. ఒకవేళ ఉన్నా కేవలం 0.001 మిల్లీ గ్రాములకు మించకూడదు. కానీ తాజా శాంపిల్స్ పరీక్షల్లో ఇది 17.64 మిల్లీ గ్రాములున్నట్లు తేలడం డాక్టర్లను సైతం కలవరపెడుతోంది. ఏలూరులో దాదాపు ఆరు ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి పరీక్షించగా.. అన్ని చోట్లా దాదాపు ఒకే ఫలితాలు రావడంతో జనాల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొన్నేళ్లుగా నగరానికి సరఫరా అవుతున్న కృష్ణా, గోదావరి జలాలు విషతుల్యం కావడం వల్లే రోగుల శరీరాల్లో సీసం, నికెల్ చేరినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు ప్రభుత్వాల నిర్లక్ష్యం, రైతుల విచ్చలవిడితనం బయటికొస్తున్నాయి.

### శాంపిల్స్ చూసి విస్తుపోతున్న డాక్టర్లు..

ఏలూరు పలు ల్యాబ్‌లకు వెళ్తున్న శాంపిల్స్ ప్స్ను డాక్టర్లు నిర్ఘాంతపోతున్నారు. ఏలూరులో ఎన్నేళ్లుగా ఇలాంటి నీటిని జనం వాడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇంతటి హానికర రసాయనాలు నీటిలో ఉండేందుకే వీల్లేదని, అలాంటిది వేల రెట్లు ఎక్కువగా ఉండటం, దాన్ని కొన్నేళ్లుగా అలాగే వాడేస్తుండటంతో జనం శరీరాల్లో భారీగా సీసం, నికెల్ అవశేషాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం రోగులుగా మారిన వారితో పాటు ఇతరులను కూడా పరీక్షించాల్సిన అవసరం ఉందని వారు చెబుతున్నారు. మరి ప్రభుత్వం అందుకు సిద్ధమవుతుందా లేక తీవ్రత బయటపడితే అభాసుపాలు కావాల్సి వస్తుందని అన్నారు.

# నేడే శ్రీదత్త బ్రెయిన్ అండ్ కిడ్నీ కేర్ సెంటర్ ప్రారంభం

### నేటి నుండి నెల రోజుల పాటు ఉచిత ఓపి. డాక్టర్ కృష్ణ కాంత్

### అన్ని పరీక్షలకు 30 శాతం డిస్కౌంట్



నరసరావుపేట ప్రజాపాలన : శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే శ్రీ దత్త బ్రెయిన్ అండ్ కిడ్నీ కేర్ సెంటర్ ను గురువారం ప్రారంభిస్తున్నట్లు హాస్పిటల్ ఎండి డాక్టర్ కృష్ణ కాంత్ తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహిస్తున్నామని అన్నారు .హాస్పిటల్లో కొత్తగా బ్రెయిన్ అండ్ కిడ్నీ కేర్ సెంటర్ ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట ఎంపీ పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభిస్తారని తెలిపారు. హాస్పటల్ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదు సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హాస్పటల్ నందు నూతన విభాగాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . కిడ్నీ కి సంబంధిత నిర్ధారణ పరీక్షల కొరకు ఇ ఇ జి, ఎన్ సివి,ఎన్ ఎం జి,బిఎ ఇ ఆర్ మొదలగు అత్యాధునిక పరీక్షల తో కూడిన న్యూరో ల్యాబ్ ను ప్రారంభిస్తున్నట్లు కృష్ణ కాంత్ తెలిపారు. మెదడు ,వెన్నుపూస, నరములు ,పక్షవాతం ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పక్షవాతం వచ్చిన మొదటి నాలుగు గంటల నుండి ఆరుగంటలు అత్యంత కీలకం అన్నారు. ఆ సమయంలో రోగులకు సమర్థవంతమైన చికిత్స అందించగలిగితే దీర్ఘకాలిక వైకల్యాల బారి నుండి వారిని కాపాడుకోవచ్చని తెలిపారు. అత్యాధునిక యూనిట్ శ్రీ దత్త హాస్పిటల్ నందు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ యూనిట్లో అత్యాధునిక మానిటరింగ్ సిస్టం 24 గంటలు అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణ తో పాటు అత్యాధునిక ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. కిడ్నీ మరియు మూత్ర సమస్యలుకు సంబంధించిన వైద్యులు డా. మణికంఠ సురేష్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు .డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ షుగర్ వ్యాధి , గుండె వ్యాధులకు ప్రత్యేక వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ పి ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.







## సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



చిలకలూరిపేట:ప్రజాపాలన : అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ నాయకత్వం ప్రస్తుత సంక్షోభ భారతాన్ని సంక్షేమ భారతంగా మార్చగలరని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ కన్వీనర్ ఎం.రాధాకృష్ణ అన్నారు. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా పట్టణములోని చౌత్ర సెంటర్ లో గల ఉమా మహేశ్వర స్వామి దేవాలయం లో మృత్యుంజయ జపాన్ని జరిపించి స్వామివారికి విశేష అర్చన అభిషేకాలను జరిపించారు. అనంతరం స్థానిక తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ లో సోనియాగాంధీ అనారోగ్యాన్ని జయించాలని, సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని , సుదీర్ఘకాలంపాటు దేశానికి సేవలు అందించాలని కోరుతూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఆదర్శ మహిళా నేత సోనియా గాంధీ అనిఆమె సేవలు కాంగ్రెస్ పార్టీకే కాదు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ నేత లైన పండిట్ జవహరల్ నెహ్రూ లాల్ బహదూర్ శాస్త్రి ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ,పీవీ నరసింహారావు లు ఏ విధంగా బంగారు బాటలు వేశారో అదే బాటలో 10 సంవత్సరాల పాటు యూపీఏ ప్రభుత్వం ప్రభుత్వాన్ని నడిపించిన ఘనత సోనియా గాంధీదేనని అన్నారు.వ్యవసాయరంగ నిర్వహణలో కీలక పాత్ర పోషించే వ్యవసాయ కూలీల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత సోనియా గాంధీ దేనని అన్నారు పారదర్శక పాలన కోసం ఆర్టీఐ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కూడా సోనియా గాంధీ దేననిఅన్నారు. గొప్ప దార్శనికురాలైన సోనియాగాంధీ సమర్థవంతమైన నాయకత్వం దేశానికి అవసరమని ఆమె ఆయురారోగ్యాలతో కొనసాగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న వ్యవసాయ రంగ సంక్షోభం రైతన్నల నిరసనలు కరోనా వ్యాప్తి లాక్ డౌన్ కష్టాలను దృష్టిలో ఉంచుకుని జన్మదిన వేడుకలు కాకుండా సేవా కార్యక్రమాలు మాత్రమే చేపట్టాలని ప్రకటించిన ఆదర్శ మానవతా మూర్తి సోనియా గాంధీ యని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే సోనియమ్మకు కాంగ్రెస్ కార్యకర్తలు అందించే జన్మదిన కానుకని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ ఎం. ప్రసన్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చే రెడ్డి శ్రీ రామ్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు జాస్టినాగ ఆంజనేయులు ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మద్దు మాల ప్రసన్న ఆంజనేయులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నసిరుద్దీన్ ,కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రాంతి కుమార్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ కరీమూన్, యన్ యస్ యు ఐ అధ్యక్షులు షేక్ బాషా ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి భాస్కరరావు, దార్ల రాజు ,కె రమేష్, చేరెడ్డి విజయభాస్కరరెడ్డి, నందిగం సాంబయ్య, షేక్ మస్తాన్ వలి, సేవా దళ్ నాయకులు అన్నపరెడ్డి వినయ్ కుమార్, షేక్ ఖాజా బుడే, నెల్లూరు వెంకటేశ్వరరావు, పులి వెంకటేశ్వరరావు, రామాంజనేయ సింగ్ రిటైర్డ్ ఆర్మీ అధికారి ,కేతావతు మంత్రు నాయక్, యస్టి విభాగం నాయకులు కేతావతు సాంబశివ నాయక్, కేళావతు రాజు నాయక్, అన్నలదాసు శతవర్ధన్ రావు, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాం బాబు, మహిళా కాంగ్రెస్ నాయకులు షేక్ షకీలా, షేక్ నాసర్బి, జి రవి ,షేక్ మహబూబ్ సుబాని, పూజారి వారణాసి శరత్ కుమార్, పాస్టర్ విజయ్ తోపాటు పలువురు , కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆమంచి పరామర్శ



వేటపాలెం(ఒంగోలు) : విద్యుత్ ఘూతానికి గురై ప్రాణాలు కోల్పోయిన, రోశయ్య కాలనీకి చెందిన ఇద్దరు బాలల కుటుంబాన్ని, చీరాల మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ మంగళవారం రాత్రి పరామర్శించారు.ఆడుకోటానికి వెళ్లి ఒక మూతబడిన రైస్మిల్లు లో, కరెంట్ తీగలు తగిలి, రోశయ్య కాలనీ యానాది సంఘానికి చెందిన కోనేటి అంజి, కోనేటి నాగవరపమయ్య మృతి చెందిన విషయం తెలియగానే ఆయన స్పందించారు. ఆమంచి కృష్ణమోహన్ హుటాహుటిన వారి కుటుంబాన్ని పరామర్శించి, చనిపోయిన ఇద్దరు పిల్లల తల్లి దండ్రులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తానని కూడా ఆయన హామీ ఇచ్చారు. ఈ కరెంట్ షాక్ కి కారణం అయినటునటువంటి వారు ఎవరైనా సరే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆమంచి చెప్పారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బాలుర కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి నాయకులు

### పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసిన వైసీపీ యువనేత మించాల



వేటపాలెం(ఒంగోలు) : వైసిపి యువనాయకులు కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు, బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా, వైసీపీ యువనేత మించాల సాంబశివరావు, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసారు.చీరాల, పిట్టల వేట కోసమని వెళ్లిన ఇద్దరు బాలురు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన, స్థానిక వేటపాలెం మండలం ఓసి కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కోనేటి ఆంజనేయులు, కోనేటి నాగరపమయ్య లు స్థానిక రైస్ మిల్లు సమీపంలో, వేట కోసం వెళ్లగా అక్కడ పడి ఉన్న విద్యుత్ వైర్లు తగిలి, అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన బాలురకుటుంబాన్ని ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి సూచనల మేరకు, మాజీమంత్రి డాక్టర్ పాలేటి. రామారావు, డాక్టర్ వరికూటి అమృతపాణి, జంజనం శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి గవినిశ్రీనివాసరావు, మించాల.సాంబశివరావులు పరామర్శించారు. జరిగిన సంఘటనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోయామని, తక్షణమే కుటుంబానికి అందవలసిన ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. విద్యుత్ అధికారి డి.ఈ., మరియు రూరల్ సిఐ తోను ఇప్పటికే మాట్లాడటం జరిగిందని, ప్రమాదానికి సంబంధించి రావలసిన, అన్ని రకాల సదుపాయాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, బాలురు కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## ఇన్ఫోసిస్ కు ఎంపికైన సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు



వేటపాలెం, ప్రజాపాలన: ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెని ఇన్ఫోసిస్ కు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ చీరాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో బుధవారం తెలియజేశారు. ఇటీవల ఇన్ఫోసిస్ నిర్వహించిన ఇన్ఫిటిక్యూ ఇంటర్వ్యూల లో కళాశాల బి.టెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగము నుండి ఏ దేవరాజ్, బి లక్ష్మిశ్రీ హర్ష లు ఎంపికయ్యారన్నారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రు.3.60 లక్షల వేతనము ఇస్తారన్నారు. ఇన్ఫోసిస్ నిర్వహించిన ఇన్ఫిటిక్యూ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులను సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి హరిణి, ప్రాంగణ ఎంపికల అధికారి యన్ పూర్ణచంద్ర రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# వృద్ధురాలికి అండగా నిలిచిన కోడూరు జర్నలిస్టుల కృషి అభినందనీయం

- నిరుపేద రాలి జీవితంలో వెలుగులు నింపిన కోడూరు పాత్రికేయులు
- నిలువ నీడలేని వృద్ధురాలికి నూతన ఇంటి నిర్మాణం
- కన్నబిడ్డల్లా ఆదుకున్నారని వృద్ధురాలి ఆనందం
- ఇంటి నిర్మాణం విషయంలో దాతల సహకారం మరువలేనిదని పలువురి ప్రశంసలు



కోడూరు () : కోడూరు మండల పరిధిలోని పోటుమీద గ్రామంలో పాశం సీతమ్మ అనే ఒక వృద్ధ మహిళ తన మనవరాలితో కలిసి పూర్తిగా శిథిలమై పోయినటువంటి పూరి గుడిసెల్లో చలికి వణుకుతూ వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ దయనీయమైన దీనావస్థలో ఉన్న ఆ వృద్ధురాలి గుర్తించి తెలుసుకుని ఆమెకు ఏదైనా సహాయం చేయాలని ఆలోచన చేసి నెల రోజులకు పైగా కష్టపడి దాతల సహకారంతో ఒక ఇంటిని మరుగుదొడ్డిని నిర్మించి ఆ వృద్ధ నిరుపేద మహిళకు కొండంత అండగా నిలిచారు కన్నబిడ్డలలాగా ఆదరించారు. లక్ష రూపాయలకు పైగా దాతల సాయంతో ఏర్పాటుచేసిన గృహాన్ని దాతల్లో ఒకరైన టువంటి జనసేనా పార్టీ మాస్టర్ ట్రైనర్ రాయపూడి వేణుగోపాలరావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పాత్రికేయ రంగానికి వన్నె తెచ్చే విధంగా తోట శ్రీనివాస రావు, జొన్నా రవిశంకర్ చేసిన కృషి మరువలేనిదని వారిని అభినందించారు. పాత్రికేయులుగా పనిచేస్తూ ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకు రావడమే కాకుండా వాటిని పరిష్కార దిశగా తీసుకు వెళ్ళటం స్ఫూర్తి దాయకమని అన్నారు సీతమ్మ మనవరాలుకి గత 15 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డ్ ను పాత్రికేయులు సహకారంతో ఈ రోజు స్థానిక వి ఆర్ వో చేతుల మీదగా వారికి అందించారు. అనంతరం సీతమ్మకు వారి మనవరాలికి పాత్రికేయుడు తోట గోపి ఆర్థిక సౌజన్యంతో నూతన వస్త్రములు అందించారు. పాత్రికేయులు కొండవీటి సురేష్ కంచర్ల పల్లి వెంకట నాంచారయ్య మరియు కిరాణా వ్యాపారస్తులు కోడూరు నాగరాజు వారి ఆర్థిక సౌజన్యంతో నెలకు సరిపడా సరుకులు 25 కేజీల బియ్యం అందించారు. అనంతరం నూతన గృహంలో స్థానిక సచివాలయ కార్యదర్శి మరియు వాలంటరీ ల ఆధ్వర్యంలో పాలు పొంగించి వచ్చిన వారందరికీ అల్పాహారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగాయలంక జనసేన నాయకులు బండ్రెడ్డి మల్లికార్జున రావు, కార్యదర్శి కె ఉదయలక్ష్మి స్థానిక వాలంటరీ లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ నూతన గృహ నిర్మాణానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా పాత్రికేయులు తోట శ్రీనివాసరావు, జొన్న రవిశంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





# విద్యుత్ ఘూతానికి అన్నదమ్ములు బలి



వేటపాలెం(ఒంగోలు) : మూతబడిన రైసు మిల్లులో పిట్టల కొట్టుకొనటానికి వెళ్లి ఇద్దరు అన్నదమ్ములు విద్యుద్ఘాతానికి గురై మరణించిన విషాద ఉదంతమిది. రోశయ్య కాలనీ, యానాది సంఘానికి చెందిన అన్నదమ్ములు కోనేటి నాగవరపమయ్య (15), కోనేటి అంజి(13), రోశయ్య కాలనీ ఎదురుగా గల అక్కాయపాలెం పంచాయతీ పరిధిలోని, యానాదిసంఘం ప్రక్కనే మూతబడిన కుర్రా యుగంధర్ రైస్ మిల్లులో, మంగళవారం సాయంత్రం పిట్టలు కొట్టుకొనుటకు వెళ్లి, కరెంట్ వైర్లు తగిలి అక్కడికక్కడే మరణించారు. ఆడుకోవడానికి వెళ్లిన పిల్లలు ఎంతకీ తిరిగి రాకపోవడంతో, వాళ్ల తల్లిదండ్రులు వెతుక్కుంటూ వెళ్లగా, విగతజీవులై కనిపించారు. దీంతో యానాది సంఘంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 10, డిసెంబర్ 2020

# ప్రైవేట్ ఉపాధ్యాయుల వెతలు

విద్యా బుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే జ్ఞాన శిఖరం గురువు. అందుకే భారతీయ సంస్కృతిలో గురువును దైవంగా కొలుస్తారు. కరోనా నేపథ్యంలో విద్యా స్వరూపం మారింది. ముఖ్యంగా ఆన్‌లైన్ విద్య కొనసాగించడంతో ఆచార్య దేవోభవ అని పిలిచే గురువు ఆదరణకు నోచుకోక ఆసరా కరువైంది. ఈ దుస్థితి నేడు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నారు. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా వినూత్నమైన విధానాలు, ఆధునికత, చక్కటి నిర్వహణ, ఆంగ్ల భాష బోధన లాంటి అంశాలు ప్రైవేట్ పాఠశాల పట్ల మక్కువ చూపించడానికి ప్రధాన కారణాలు. అంతేకాకుండా కుటుంబాల్లో పెరుగుతున్న ఆదాయంతో పాటు అవకాశాల దృష్ట్యా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంత నగటు తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించడానికి వెనుకాడడం లేదు. దేశ వ్యాప్తంగా నమోదైన 25 కోట్ల మంది విద్యార్థుల్లో 12 కోట్ల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారనే యు డైస్ -2019 (యుడైఐఎస్ఇ) గణాంకాలే దీనికి నిదర్శనం. ఈ సంఖ్య దేశంలో ఉన్న 10.9 లక్షలు ప్రభుత్వ పాఠశాలలతో పోల్చితే 4.5 లక్షల ప్రైవేట్ పాఠశాలలు ఉండడం గమనార్హం. దేశంలో 73 శాతం తల్లిదండ్రులు మంచి నాణ్యమైన విద్య కొరకు ప్రైవేట్ పాఠశాలల పట్ల మక్కువ చూపిస్తున్నారని జాతీయ శాంపిల్ సర్వే సంస్థ (ఎన్ఎస్ఎస్ఒ) ఫలితాలు చెబుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల వృద్ధి ఉపాధ్యాయ విద్య పూర్తి చేసిన మెజారిటీ నిరుద్యోగులకు ఉపాధినిస్తున్నది. వీటికి భిన్నంగా ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యల వలయంలో చిక్కడంతో వీటి ప్రభ రోజు రోజుకూ తగ్గుతున్నది. వాస్తవంగా, వృత్తిపరంగా భద్రత కలిగి సకల సౌకర్యాలు గల ప్రభుత్వ టీచర్లగా నియామకం కావాలని నగటు చాత్రోపాధ్యాయుని కల. కానీ అందరికీ ప్రభుత్వ ఉద్యోగం రావడం అసాధ్యం. పోటీలో నిలబడలేని మెజారిటీ యువత ప్రైవేట్ ఉపాధ్యాయులుగా రాణిస్తూ జీవితంలో స్థిరపడి పోతున్నారు. ఇటీవల కరోనా విపత్తుతో విద్యావ్యవస్థ సంక్షోభంలో పడింది. దీని ప్రభావం ప్రైవేట్ పాఠశాలల మనగడపై, ఆ ఉపాధ్యాయుల ఉద్యోగంపై తీవ్రంగా పడింది. ఈ వృత్తిని నమ్ముకొని బతుకీడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల టీచర్ల పరిస్థితి గందరగోళంలో పడింది. కరోనాతో ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా కేంద్ర మార్గదర్శకాలననుసారం రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ బోధనకు శ్రీకారం చుట్టాయి. ఈ బోధనలో ఉపాధ్యాయుని పాత్ర తగ్గిన మాట వాస్తవం. కానీ సమన్వయకర్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులందరూ ఈ పని చేస్తున్నప్పటికీ, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు జీతాలు ఇవ్వలేక అతి తక్కువ మందిని మాత్రమే ఉంచుకొని భాగస్వామ్యం చేస్తున్నారు. దీనితో మెజారిటీ ప్రైవేట్ ఉపాధ్యాయులు ఉపాధి కోల్పోయి ప్రత్యామ్నాయ మార్గాల వైపు మొగ్గు చూపుతున్నారు. వీరు గ్రామీణ ప్రాంతాలలో రైతులుగా, ఉపాధి హామీ కూలీలుగా, కూరగాయల వ్యాపారులుగా, తాపీ మేస్త్రీలుగా, పెయింటర్లుగా, కార్పెంటర్లుగా, గొర్రెల కాపరులు లాంటి వృత్తులను ఆశ్రయించి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. మరి కొందరు కుటుంబాన్ని పోషించలేక బలవన్మరణాలకు పాల్పడడం ఆందోళన కలిగించే విషయం. రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించినప్పటికీ యజమాన్యాలు తమకు సగం వేతనం కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ, లాక్‌డౌన్ సమయంలో కూడా ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేసినట్లు 25 శాతం మంది తల్లిదండ్రులు వెల్లడించారు. అయినప్పటికీ దాదాపు 50 శాతం ఉపాధ్యాయులకు మార్చి నెల వేతనం కూడా చెల్లించలేదని గ్లోబల్ స్కూల్ లీడర్ నివేదిక పేర్కొన్నది. ప్రస్తుతం ఆన్‌లైన్ విద్య పేరుతో కూడా ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. మరోవైపు చిన్న, మధ్య స్థాయి ప్రైవేట్ పాఠశాలలు నడపలేమని యజమాన్యాలు చేతులెత్తేస్తున్నాయి. నేటి అన్‌లాక్ ప్రక్రియలో కూడా విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో తెరిచే పరిస్థితి లేకపోవడంతో లాక్‌డౌన్ సమయంలో వలస కూలీల సమస్యల తర్వాత ప్రైవేట్ ఉపాధ్యాయులు నిలవనున్నారు. ఈ పరిస్థితుల్లో భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తి చేపట్టే యువతరాన్ని ప్రభావితం చేస్తున్నది. విద్యాభివృద్ధిలో ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటు ఉపాధ్యాయుల కృషి ఉందనడంలో సందేహం లేదు. విద్యాపరంగా ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ప్రైవేట్ పాఠశాలలు ముందుకు వెళ్లడమే దీనికి నిదర్శనం. కావున ప్రభుత్వాలు వారి సంక్షేమానికి చట్టపరమైన, విధాన పరమైన చర్యలకు శ్రీకారం చుట్టాలి. ఇన్నాళ్లు తమ సేవలను వినియోగించుకున్న యాజమాన్యాలు విధిగా వారికి జీతాలు చెల్లించే విధంగా కృషి చేయాలి. ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు సైతం సేవా నిబంధనలను అమలు పరుస్తూ, యాజమాన్యాలు వారిని ఇష్టారీతిగా తొలగించకుండా ఉండడానికి విధి విధానాలు రూపొందించాలి. వారి జీవన భద్రతకు ఆర్థిక తోడ్పాటు అందించడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి. నైపుణ్యాభివృద్ధి పెంపొందించడానికి వృత్తిపరమైన శిక్షణ ఇవ్వాలి. సమాన పనికి సమాన వేతనం అనే రాజ్యాంగబద్ధ హక్కును ప్రైవేట్ పాఠశాలలు తప్పక అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సదుపాయం, హెల్త్ కార్డు లాంటి సౌకర్యాలను కల్పించాలి. ఆన్‌లైన్ విద్యలో ప్రైవేటు ఉపాధ్యాయులను సైతం భాగస్వామ్యం చేసి వారికి కనీస వేతనం చెల్లించాలి. ప్రైవేటు యాజమాన్యం నడపలేని చిన్న, మధ్య స్థాయి బడ్జెట్ పాఠశాలలపై అధ్యయనం చేసి వాటిని ప్రభుత్వమే నడిపించాలి. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ టీచర్లను విద్యా వాలంటీర్లుగా నియమించాలి. యువతరానికి ఉపాధ్యాయ వృత్తిని ఒక అవకాశంగా మార్చాలి. ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, ఫీజులపై సమగ్రమైన విధానాన్ని అవలంబించాలి. దేశ వ్యాప్తంగా వీటిలో పని చేసే ఉపాధ్యాయుల సమాచారాన్ని యాజమాన్యాలు ఎప్పటికప్పుడు విద్యాశాఖకు చేరవేయాలి. విద్యా హక్కు చట్టం పటిష్టంగా అమలు జరిగేటట్లు చర్యలు చేపట్టాలి. కోవిడ్ -19 నియమావళితో సాధ్యమైనంత త్వరగా పాఠశాలలను ప్రారంభించే విధంగా కసరత్తు చేయాలి. అప్పుడే వారి సమస్యలు పరిష్కరించబడి సామాజిక న్యాయం చేకూరుతుంది.

# విశ్వాసం కోల్పోతున్న ప్రభుత్వ వాదన

నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశంలో పెల్లుబుకిన ఉద్యమం కేంద్రంలో అధికారంలో వున్న వారికి ఆశ్చర్యం కలిగించింది. ప్రభుత్వం చెబుతున్న ప్రకారం ఈ చట్టాల వల్ల పెద్ద సంఖ్యలో ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటవుతాయి, మధ్య దళారీలు మాయమవుతారు, రైతులు స్వేచ్ఛగా తమ సరుకును ఎవ్వరికైనా అమ్ముకోవచ్చు, కళ్లం దగ్గర ధర కూడా పెరుగుతుంది. రైతులు మాత్రం ఈ వాదనను అంగీకరించడానికి సిద్ధంగా లేరు. కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ మార్కెట్ లోకి ప్రవేశించడంతో పాటు కనీస మద్దతు ధర అనే పద్ధతిని లేకుండా చేయడానికే ప్రభుత్వం ఈ వాదనలు చేస్తున్నదని భావిస్తున్నారు. రైతు ఉత్పత్తుల వాణిజ్యం, వ్యాపారం (ప్రోత్సాహం-సౌలభ్యం)ల చట్టం-2020 ప్రకారం గ్రామీణ ప్రాంతంలో మార్కెట్ కమిటీలు పెత్తనం చెలాయిస్తున్నాయని ప్రచారం చేస్తున్నారు. ఈ అంచనా తప్పు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే వరి 29 శాతం, గోధుమ 44 శాతం మాత్రమే మండీలలో అమ్మబడుతున్నాయి. అంటే 49 శాతం వరి, 36 శాతం గోధుమలను స్థానిక ధాన్యం వ్యాపారులకు, ఎరువులు-మందుల సరఫరాదారులకు అమ్ముతున్నారు. మరో రకంగా చూస్తే రైతులు పండించిన పంటలో ఎక్కువ భాగం మండీలలో అమ్మడం లేదు. రెండు కారణాల వల్ల రైతులు మండీలకు బయటే అమ్ముకుంటున్నారు. మొదటి కారణం కావాల్సినన్ని మండీలు లేకపోవడం. 1976లో దేశం మొత్తం మీద 4,145 పెద్ద మార్కెట్లు ఉండేవి. సగటున 775 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో పని చేస్తుండేవి. జాతీయ వ్యవసాయ కమిషన్ సూచన ప్రకారం ఒక రైతు తన ఎండ్లబండిలో ఒక గంటలో మండీకి చేరుకునేలా ఉండాలి. ఈ సూచన అమలు జరగాలంటే ఒక మండీ 80 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండాలి. దీనిప్రకారం చూస్తే దేశంలో 41,000 మండీలు ఉండాలి. కానీ 2019లో 6630 మండీలు మాత్రమే ఉన్నాయి. దీని ప్రకారం చూస్తే 463 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక మండీ ఉన్నది. ఒక ప్రభుత్వ కమిటీ వేసిన లెక్కల ప్రకారం 2017లో 10,130 మండీలు ఉండాలని సూచించింది. ఏ లెక్క ప్రకారం చూసినా మండీల సంఖ్య తప్పనిసరిగా పెరగాల్సిందే అనేది అర్థం అవుతున్నది. రెండవ కారణం చిన్న, మధ్య తరగతి రైతులు తాము అమ్ముకునే కొద్దిపాటి పంట కోసం రవాణా చార్జీలు భరించి మండీకి తీసుకువెళ్ళి అమ్మితే గిట్టుబాటు కాదు. కాబట్టి రైతు తన గ్రామంలోని స్థానిక వ్యాపారికే తక్కువ ధరకైనా అమ్ముకోవడానికి సిద్ధపడుతున్నాడు. మండీల స్థానంలో ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటు చేసినా చిన్న, మధ్య తరగతి రైతులు తమ గ్రామంలోని వ్యాపారికే తమ సరుకు అమ్ముకుంటారు. ఈ పరిస్థితి మారాలంటే పొలం దగ్గరే మెరుగైన ఆర్థిక వెసులుబాటు ఏర్పడాలి. రెండవది మండీలకు బయట అమ్ముకునే అవకాశం ఇప్పటికే చాలా రాష్ట్రాలలో ఉన్నది. ఇప్పటికే 18 రాష్ట్రాలు ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లకు బయట ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటు చేసుకునే అనుమతినిచ్చాయి. 19 రాష్ట్రాలలో రైతుల దగ్గర నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇచ్చాయి. ప్రభుత్వం ఇన్ని అవకాశాలు కల్పించినా ఇప్పటికీ ప్రయివేటు రంగం నుంచి చెప్పుకోదగ్గ పెట్టుబడి వ్యవసాయ రంగానికి రాలేదు. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే అది కూడా కొన్ని పంటలకు మాత్రమే ప్రయివేటు మార్కెట్లు ఏర్పడ్డాయి. మార్కెట్ వ్యవస్థలో ప్రయివేటు పెట్టుబడి బాగా తక్కువ ఉండటానికి ప్రధాన కారణం...పంట దిగుబడుల సేకరణ, అన్నీ ఒకచోటికి చేర్చడం మోయలేని భారం కనుక. మండీ వ్యాపారం లోకి ప్రయివేటు వ్యాపారులు ప్రవేశించాలంటే....కొత్తగా సేకరణ కేంద్రాల ఏర్పాటుకు విపరీతమైన ఖర్చు అవుతుంది. దానితోపాటు సిబ్బంది జీతాలు, గ్రేడింగ్, నిల్వ చేయడం, రవాణ ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. చిన్న, మధ్య తరహా రైతులు పెరిగిన కొద్దీ ఖర్చు కూడా పెరిగిపోతుంది. కార్పొరేట్ సంస్థలు నగరాల్లో ఏర్పాటు చేసిన చిల్లర గొలుసుకట్టు దుకాణాలలో అమ్మకం, నిల్వ చేయడానికి అదనపు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రెండవది సరుకు మురిగిపోయే అవకాశం కూడా ఉంటుంది. అందుకని మాల్స్ నడిపేవారు కూరగాయలు, పండ్లు, మండీల నుంచే కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. నేరుగా రైతుల నుంచి కొనేందుకు ఇష్టపడటం లేదు. ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటయినా మండీలలో చెల్లించే పన్నులకు సమానంగా లావాదేవీల ఖర్చులు ఉంటాయి. అందుకని ప్రయివేటు రంగంలో రైతులు అధిక ధరలు పొందుతారనేందుకు హామీ ఏమీ లేదు. ప్రస్తుతం నడుస్తున్న ప్రయివేటు మార్కెట్లలో కూడా రైతులు ఎక్కువ ధర పొందడం లేదు. మండీ పన్నుల కంటే బయట లావాదేవీలకు ఎక్కువ ఖర్చు అయితే అది కూడా రైతు నెత్తిన పడుతుంది. తద్వారా ధర తగ్గిపోతుంది. దాంతో రైతు నుంచి మరింత ధర పిండినట్టు అవుతుంది. మండీలలో వసూలు చేస్తున్న పన్నులు నిరుపయోగమని చాలా మంది వాదిస్తుంటారు. మండీలలో వసూలయిన పన్నులు మండీలలో మౌలిక సదుపాయాల కల్పనకే తిరిగి ఖర్చు పెడుతుంటారు. మండీల పన్నులు తగ్గిస్తే సౌకర్యాల కల్పనకు మిగులు ఏర్పడక నిధులు తగ్గిపోతాయి. దానితో ఏ అభివృద్ధీ జరగదు. పంజాబులో ప్రభుత్వం మార్కెట్ కమిటీ ఫీజు, గ్రామీణ అభివృద్ధి ఫీజు పేరుతో రెండు ఫీజులు వసూలు చేస్తున్నది. పంజాబ్ మండీ బోర్డులు ఈ నిధులను గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి, దావాఖానాలకు, తాగునీటి సరఫరాకు, మురుగు నీళ్ళ నిర్వహణకు, గ్రామీణ విద్యుదీకరణకు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఉపశమనం కల్పించేందుకు వాడుతున్నారు. మండీల వ్యవస్థను నిర్వీర్యం చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి, నిర్వహణకు నిధుల కొరత ఏర్పడుతుంది. కనీస మద్దతు ధర అనేది కాగితాల మీద ఉంటుంది. ఇప్పుడు రూపొందిస్తున్న విధానాలను గమనిస్తే కనీస మద్దతు ధరను నిర్వీర్యం చేసే వ్యూహం కనబడుతున్నది. ఉత్పత్తి ఖర్చులు, కూలీల ఖర్చులు, వ్యవసాయంలో చాలా వేగంగా పెరుగుతున్నాయి. అందుకని కనీస మద్దతు ధరను ప్రతి సంవత్సరం పెంచితేనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవన ప్రమాణాలను కాపాడుకోవచ్చు. గత అయిదారేళ్లుగా కనీస మద్దతు ధర చాలా నెమ్మదిగా పెరుగుతున్నది. రెండవ అంశం కనీస మద్దతు ధర నిర్ణయించేందుకు ఉత్పత్తి ఖర్చులో కుటుంబ శ్రమ విలువను కూడా కలిపి...ఆపై 50 శాతాన్ని జోడించి ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించలేదు. దీంతో రైతులు ప్రతి పంటలో క్వింటాల్‌కు రూ.200 నుంచి రూ.500 వరకు నష్టపోతున్నారు. వ్యవసాయ ధరలు, ఖర్చుల కమిషన్ ప్రభుత్వానికి బహిరంగంగా జరుగుతున్న ఆహారధాన్యాల కొనుగోళ్ళను అరికట్టాలని సూచించింది. రైతులకు నష్టదాయకమైన ఈ విధానాలు రైతులకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో పంటల కొనుగోళ్ళు కనీస మద్దతు ధరకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు, మండీలలో జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలోని రైతులు చట్టపరంగానే తమకు రెండు వైపులా నష్టం జరగవచ్చని భావిస్తున్నారు. మండీలు బలహీనపడి, ప్రయివేటు మార్కెట్లు ప్రవేశించి...కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వకుండా విస్తరించితే... కాలక్రమంలో వీరికి కనీస మద్దతు ధర రాదని భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ల అవసరం తీరిపోయిందని, రాష్ట్రాలు మండీలకు స్వస్తి చెప్పవచ్చని నవంబర్ 2019లో కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. ఈ అంశాన్ని రైతులు గమనిస్తూనే ఉన్నారు. నిరసన తెలుపుతున్న రైతులను దేశద్రోహులని, ఖలిస్థాన్ వాదులని ముద్ర వేయడం కూడా రైతులను ప్రభుత్వం నుంచి దూరం చేసింది. వ్యయసాయ బిల్లుల విషయంలో ప్రభుత్వం చేసిన శాసనపరమైన దుస్సాహసం సరైనది కాదు. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. ప్రభుత్వం పునరాలోచించుకుని బేషరతుగా రైతులను చర్చలకు ఆహ్వానించాలి. ఇదే సందర్భోచిత ప్రారంభం అవుతుంది.

# మనోనిబ్బరాన్ని దెబ్బతీసే విధానాలు

ప్రధాని మోడీ తనకు ఏ చిక్కు సమస్య ఎదురైనా...దేశభక్తి గురించి, దేశ సరిహద్దుల్లో అన్నింటికీ తెగించి కావలి కాస్తున్న వీర జవాన్ల గురించి మాట్లాడతారు. నోట్ల రద్దును విమర్శిస్తే బొత్తిగా దానితో సంబంధం లేని వీర సైనికుల ప్రస్తావన మన్ కీ బాత్‌లో తీసుకు వచ్చారు. మనకు ఎంత దేశభక్తి ఉన్నా అది ఆ వీర సైనికుల తెగువ పాటిది కాలేదు కదా అని మనం మిన్నకుండిపోతాం. అయితే తాజాగా మోడీ ప్రభుత్వం ఆ రక్షణ రంగంలోని సిబ్బంది పెన్షన్లకే ఎసరు పెడుతూ ప్రతిపాదనలు ముందుకు తెచ్చింది. ఒక పక్క లడఖ్ సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తోంది. ఇంకొక వైపున మిలిటరీ వ్యవహారాల శాఖ (ఇది ముఖ్య సైన్యాధికారి బిపిన్ రావత్ నాయకత్వంలో పని చేస్తుంది) ఇటీవల మన సైనికుల పదవీ విరమణ వయస్సును పెంచుతూ, అదే సమయంలో వారి పెన్షన్‌ను తగ్గిస్తూ ప్రతిపాదనలను ముందుకు తెచ్చింది. ప్రస్తుతం 20 సంవత్సరాల సర్వీసు పూర్తి చేస్తే పూర్తి పెన్షన్‌కు అర్హత వస్తుంది. ఇప్పుడు చేసిన తాజా ప్రతిపాదనల ప్రకారం 20 సంవత్సరాల సర్వీసుకు 50 శాతం పెన్షన్ మాత్రమే వస్తుంది. 26 నుంచి 30 సంవత్సరాల సర్వీసుకు 60 శాతం, 31 నుంచి 35 సంవత్సరాలకు 75 శాతం, అంతకు మించి సర్వీసు చేస్తేనే 100 శాతం పెన్షన్ వస్తుంది. ఇంతవరకూ 20 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన సైనికోద్యోగులు పదవీ విరమణ చేయవచ్చు. కొత్త ప్రతిపాదనలలో వారికా అవకాశం లేదు. రిటైర్‌మెంట్ దాకా సర్వీసులో కొనసాగాల్సిందే. కల్నల్ హోదాకు ఇంతవరకూ 54 ఏళ్ళు రిటైర్మెంట్ వయస్సు. ఇప్పుడు దానిని 57కు, అలాగే బ్రిగేడియర్ హోదాకు 56 నుండి 59కి పెంచాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదలను త్రివిధ దళాల సిబ్బంది తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు సోషల్ మీడియాలో సాగుతున్న చర్చలు సూచిస్తున్నాయి. సైన్యం లోని సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని తీవ్రంగా దెబ్బ తీసే ఇటువంటి ప్రతిపాదనలను మోడీ ప్రభుత్వం జనరల్ బిపిన్ రావత్ ద్వారా ఎందుకు ముందుకు తెచ్చినట్టు? యువ రక్తంతో నింపాల్సిన సైన్యంలో వృద్ధ నాయకత్వాన్ని ఎందుకు పెంచుతున్నారు? రక్షణ బడ్జెట్‌లో పెన్షన్ల నిమిత్తం ఖర్చు చేయవలసిన మొత్తం పెరుగుతోంది. అందువలన రక్షణ కొనుగోళ్ళ కోసం కేటాయింపులు తగ్గుతున్నాయి. ఈ కొత్త ప్రతిపాదనలను సమర్ధించుకోడానికి ముందుకు తెస్తున్న వాదనలు ఈ తీరుగా ఉన్నాయి- "2015లో పెన్షన్ల కోసం రూ.55,000 కోట్లు ఖర్చు చేస్తే అది కాస్తా ఇప్పుడు రూ.1.33 లక్షల కోట్లకు పెరిగింది. అందువలన రక్షణ రంగానికి అవసరమైన కొత్త యుద్ధ నౌకలను, అధునాతన ఆయుధాలను, విమానాలను సమకూర్చుకోలేక పోతున్నాం. దేశం మొత్తం మీద 32 లక్షల మంది పెన్షనర్లు (కేంద్ర పరిధిలో) ఉంటే 16 లక్షల మంది రక్షణ రంగానికి చెందినవారే ఉన్నారు. కాబట్టి ఈ పెన్షన్ ఖర్చును తగ్గించుకోవడం అవసరం." మిలిటరీని ఆధునీకరించడానికి అదనపు నిధులు కావాలి. మన దేశం ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకుంటున్న దేశాలలో ఒకటి. అయితే ఈ ఆధునిక ఆయుధాలు చాలావరకు ఆటోమేటిగ్గా పని చేసేవి. అందుచేత వాటిని ఉపయోగించేందుకు తక్కువమంది సరిపోతారు. అంటే తగ్గించాల్సింది సైన్యాన్ని. అంతే తప్ప పెన్షన్లను కాదు. అదే విధంగా రిటైర్‌మెంట్ వయస్సును పెంచడంలో అర్థం లేదు. ద్రవ్యలోటు పెరిగిపోకుండా ఉండాలంటే ఖర్చు తగ్గించుకోవాలని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒత్తిడి చేస్తుంది. దానికి మోడీ ప్రభుత్వం తలొగ్గుతుంది. మరి ఖర్చు తగ్గించుకోవాలన్నప్పుడు మోడీ తన వ్యక్తిగత వినియోగానికి ఖరీదైన జెట్ విమానాలను కొత్తగా కొనుగోలు చేయడమెందుకు? దేశ రాజధానిలో బోలెడు ప్రజాధనం వృధా చేసి కొత్తగా పార్లమెంటు భవనం నిర్మించడం ఎందుకు? లక్షల కోట్ల రూపాయల కార్పొరేట్ రుణాలను మాఫీ చేయడమెందుకు? రక్షణ రంగంలో పెన్షన్లను కుదించడంతోబాటు డిఫెన్స్ క్యాంటీన్లను బాగా కుదించాలని, వాటిలో అమ్మే సరుకులను, ముఖ్యంగా విదేశీ సరుకులను బాగా తగ్గించాలని కూడా ప్రతిపాదించారు. ఇప్పుడు దేశంలో రిటైల్ అమ్మకాలు జరిపే సంస్థల్లోకెల్లా బాగా లాభాలను ఆర్జిస్తున్నది ఈ డిఫెన్స్ క్యాంటీన్లే. వాటి వార్షిక లాభం రూ. 200 కోట్లకు పైనే ఉంటుంది. రిలయన్స్ కన్నా, బిగ్‌బజార్‌ల కన్నా ఇది ఎక్కువ. అందుచేత వీటిని కుదించాలన్న ప్రతిపాదన ఎవరికి మేలు చేకూర్చడానికో స్పష్టం అవుతూనే వుంది కదా.జనరల్ రావత్ సరిహద్దుల్లో వుండి పోరాడే బృందాలకి, తక్కిన సైనిక విభాగాలకు మధ్య ఒక విభజన రేఖ గీసేందుకు కూడా పూనుకున్నారు. పోరాడని బృందాలకు అంతగా ప్రాధాన్యత లేదని రావత్ అభిప్రాయం. ఈ చర్చను లేవనెత్తడం వెనక కూడా మిలిటరీ సేవలను అందించే రంగం లోకి పెద్దఎత్తున విదేశీ సంస్థల ప్రవేశానికి అవకాశం కల్పించే ఉద్దేశ్యం ఉంది. సప్లై, మెయింటినెన్స్ పనుల్లో ఔట్‌సోర్సింగ్ ద్వారా జొరబడేందుకు చాలా అమెరికన్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. అమెరికాతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఈ ఒత్తిడులు బాగా పెరుగుతున్నాయి. మన రక్షణ బడ్జెట్‌ను ఇంకా పెంచాలని, అందులో కొనుగోళ్ళకు, ఔట్‌సోర్సింగ్ సేవలకు మరింతగా కేటాయింపులు పెంచాలని వస్తున్న ఒత్తిడులకు లొంగుతున్నందు వల్లనే మోడీ ప్రభుత్వం ఈ విధంగా అనాలోచితంగా వ్యవహరిస్తోంది. ఈ చర్యల వలన మన రక్షణ సిబ్బంది ఆత్మస్థైర్యం, పాటవం దెబ్బతినిపోతాయి. అంతకంతకూ అమెరికన్ కాంట్రాక్టర్లపై మన రక్షణ కోసం ఆధారపడే దుస్థితి దాపురిస్తుంది.

# మా మనసులోని మాట వినరా?

రైతును రాజును చేస్తా మని ఊదరగొట్టిన పాలకులు గత 70ఏండ్లుగా అనుసరిస్తున్న వ్యవసాయ విధానాల వల్ల లక్షలాది రైతులు మళ్ళీ ఒకసారి రోడ్ల మీదికి తరలి రావాల్సి వచ్చింది. కాలక్రమంలో ప్రజల చేతుల్లో ఉండే భూ పరిమాణం తగ్గి, భూమి కోల్పోయిన వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. దేశంలో 80శాతానికి పైగా చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. ఆర్థిక ప్రమాణాల ప్రకారం చూస్తే, నానాటికీ ఆదాయం తగ్గుతూ రుణగ్రస్తమై పోతున్న రైతాంగమే నేటి భారత ముఖచిత్రమని చెప్పవచ్చు. ఇలాంటి దుస్థితిలో వ్యవసాయ ఉత్పత్తులపై 50శాతం అధికంగా ధరలను నిర్ణయించాలన్న స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి కనీసం ఆదుకోకుండా, రైతాంగాన్ని కార్పొరేట్ దళారుల దోపిడీ కోరలకు బలివ్వడానికి ప్రస్తుతం మూడు కొత్త వ్యవసాయ చట్టాలను భారత పాలకులు ముందుకు తెచ్చారు. మొదటిది - వ్యవసాయదారుల వర్తకం, వాణిజ్య చట్టం 2020. పైకి చెప్పుకున్నా ఇది 1955లో చేసిన నిత్యావసర సరుకుల చట్టాన్ని, ఆ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వ్యవసాయ ఉత్పత్తుల కమిటీలను రద్దు చేస్తుంది. నిత్యావసర సరుకులనే కొన్ని సరుకుల ధరలపై, వాటి కొనుగోలు పరిమాణంపై నియంత్రణను సవరించే పేరుతో, మార్కెట్ కమిటీలలో దళారుల, మధ్యవర్తుల దోపిడీని అరికట్టే పేరుతో వచ్చిన ఈ చట్టం నిజానికి ఫెడరల్ హక్కులను హరించి, రాష్ట్రాల అధికారాలను కుదించి వేస్తుంది. ఈ చట్టం ప్రకారం రాష్ట్ర వ్యవసాయ మార్కెట్లకావల జరిగే వ్యవసాయ లావాదేవీలపై ఎలాంటి మార్కెట్ రుసుము గానీ, సెస్ గానీ వసూలు చేయబడ దంటేనే, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలన్నీ రాష్ట్రం బయటే జరుగుతాయని అర్థం. అంటే మొదటి దశలో రైతులను ఆకర్షించడానికి కనీస మద్దతు ధర కన్నా ఎక్కువే లభించినా, క్రమక్రమంగా ఉన్న ప్రభుత్వ మార్కెట్ కమిటీలన్నీ నేటి ప్రభుత్వ



స్కూళ్ల మాదిరిగా మూత పడిపోతాయి. తత్ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు వ్యవహారమంతా కార్పొరేట్ బడా వ్యాపారుల చేతుల్లోకి వెళ్లి కనీస మద్దతు ధర అనేది గాలికి పోతుంది. రైతులకు, వ్యాపారులకు మధ్య వివాదం ఏదైనా తలెత్తితే, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ నియమించే బోర్డు నిర్ణయాలే శిరోధార్యం, కాని సివిల్ కోర్టుకు వెళ్లే అవకాశాన్ని ఈ చట్టం అనుమతించదు. రెండవది - ధరల హామీ, వ్యవసాయ సేవలపై రైతుల (సాధికారత, రక్షణ) చట్టం 2020. ఇది పేరుకు ధరల హామీ, రైతుల సాధికారత, రక్షణ చట్టమే అయినా, నిజార్థంలో అలాంటి చట్టం కాదు. అసలు ఈ చట్టం ప్రకారం, వ్యవసాయ ఉత్పత్తి, వ్యాపార లావాదేవీలపై ప్రభుత్వ నియంత్రణ పోయి, కార్పొరేట్ వ్యాపారుల నియంత్రణ వస్తుంది. ఒప్పందాలు ఉల్లంఘనకు గురి అయితే, కార్పొరేట్ వ్యాపారులను అడిగే నాథుడే ఉండడు.

మూడవది - అత్యవసర సరుకుల (సవరణ) చట్టం 2020. ఈ చట్టం రైతులకు, కొనుగోలు దారులకు మధ్యనున్న దళారీ వ్యవస్థను రద్దు చేస్తుందని పైకి చెబుతున్నప్పటికీ, అది నిజం కాదు. ఎందుకంటే సమీప భవిష్యత్తులో ప్రభుత్వ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీలే ఉండ నప్పుడు, స్థానిక దళారీల అస్తిత్వమే ఉండదు కనుక, వారి రద్దు అనేది బూటకమే అవుతుంది. అయితే స్థానిక దళారీల స్థానాన్ని కార్పొరేట్ దళారులు భర్తీ చేసి రానున్న కాలంలో రైతాంగాన్ని దోపిడీ, పీడనలకు గురిచేస్తారు. ఈ చట్టం ద్వారా కార్పొరేట్ వ్యాపారస్థులకు ఆహారధాన్యాలను ఎంతైనా నిల్వ చేసుకునే స్వేచ్ఛ లభిస్తుంది. అంబానీ, అదానీ లాంటి బడా కార్పొరేట్లు, వాల్మార్ట్ లాంటి బహుళజాతి సంస్థలు ఆహారధాన్యాలను రైతుల వద్ద చౌకగా కొని, నిల్వచేసి, కృత్రిమ ఆహార కొరతను సృష్టించవచ్చు. పంటల ధరవరలను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు. ఈ విధంగా భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలో ఉన్న వ్యవసాయ రంగంలో ఇటువంటి రైతు విధ్వంసక చట్టాలను తెచ్చి రాష్ట్రాల స్వతంత్ర అధికారాన్ని, రాజ్యాంగ విలువలను హరించి వేస్తోంది. ఇప్పటికే కునారిల్లుతున్న వ్యవసాయ రంగంలో ఈ చట్టాల ద్వారా బహుళజాతి, దేశీ, విదేశీ పెట్టుబడులకు బాహాటంగా తలుపులు తెరవడంతో రైతుల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టయింది. ఒకే దేశం-ఒకే మతం, ఒకే భాష, ప్రస్తుతం ఒకే మార్కెట్ అంటూ ముందుకు దూసుకు వస్తున్న బీజేపీ ప్రభుత్వం భవిష్యత్తులో ఒకే దేశం - ఒకే పార్టీ అనడానికి అయినా వెనుకాడదు. అందుకే లక్షలాదిగా రైతులు ఢిల్లీ ముట్టడిస్తూ దేశానికి మార్గం చూపిస్తున్నారు. కనుక ఇప్పటికైనా రైతును రాజును చేస్తామనే ప్రగల్భాలు మాని, స్వతంత్ర అధికారాల రక్షణకైనా రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ కేంద్ర ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తాయా? ఎప్పుడూ మీ మన్ కీ బాతేనా? రైతుల మనసులోని మాటల్ని ఇకనైనా వింటారా?

# ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి విద్యే

### వై.సి.పి. నాయకులు వేమూరి ప్రసాద్



ఘంటశాల, ప్రజాపాలన: ఈ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉన్నదనీ, ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ వై.సి.పి. గ్రామపార్టీ నాయకులు వేమూరి ప్రసాద్ (షావుకారు ) అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఘంటశాల పెద్దగూడెంలోని గ్రంధాలయానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దివంగత కొప్పుల పోతురాజు (దేవరకోట ) 10 వ వర్ధంతి జ్ఞాపకార్ధం ఆయన కుమారుడు కొప్పుల చంటి (వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి ) గ్రంధాలయ అభివృద్ధికి రూ. 5,100 లు, అలాగే విశ్రాంత ఈ.ఓ.పి.ఆర్డీ., అంబేద్కర్ నేషనల్ ఫిలోషిప్ అవార్డు గ్రహీత దాసి సీతారామరాజు అంబేద్కర్, కత్తి పద్మారావు సాహిత్యం కలిగిన రూ. 2000 విలువ చేసే పుస్తకాలను వేమూరి ప్రసాద్ చేతుల మీదుగా గ్రంధాలయ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలనీ, తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ ఆకాంక్షించారు. అనంతరం దాసి సీతారామరాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడు చదువుకోవాలనీ, ప్రతి పేదవాడు ప్రతి వాంతుడు కావాలనీ తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ, అందుకు బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ పడిన కష్టాలను, మనకు హక్కులు కల్పించటానికి భారత రాజ్యాంగాన్ని 2 సం॥ల 11 నెలల 18 రోజులు రాయటం జరిగిందనీ అవన్నీ కూడా విద్యార్థి దశనుంచే తెలుసుకుంటారనీ ఈ పుస్తకాలను అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ పాల సోమేశ్వరరావు, నందేటి శ్రీనివాసరావు, కొప్పుల వెంకటేశ్వరరావు, దిరిశం సుధీర్, దిరిశం రవిబాబు, దిరిశం శ్రీనివాసరావు, అంబటి కేశవరావు, కొల్లూరి తిలక్, కొండపల్లి దిలీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో మనం మన పరిశుభ్రత కార్యక్రమం




వేటపాలెం, ప్రజాపాలన: స్థానిక మండల పరిధిలోని రామన్నపేట గ్రామపంచాయతీలో మన పరిశుభ్రత కార్యక్రమం పై కార్యదర్శి బెల్లంకొండ ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ, సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తహసీల్దారు కె ఎల్ మహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఓ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశుభ్రతే మన జీవన పురోగతి అంటూ వ్యర్థాలపై వ్యతిరేక యుద్ధ పోరాటం చేయాలని అలగే ప్రజలందరిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ మనం మన పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగాడిసెంబర్ 7వ తేదీ నుంచి 21 వరకు జిల్లా, మండల, పంచాయతి స్థాయిలలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి వ్యర్థం గురించిన లాభ నష్టాలు అర్థమయ్యేలా వివరించి వారి చేత ప్రతిజ్ఞ చేయి%శీ%చి, అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా 11 గ్రూపులుగా గ్రామంలో అందరిని విభజించి పారిశుధ్యంపై మంచి అవగాహన వచ్చేలా, వ్యర్థ పోరాటంలో ర్యాలీలో పాల్గొనేలా చేయాలన్నారు. తదుపరి వేటర్నరి డాక్టర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనానికి పరిశుభ్రతే ప్రధాన సూత్రమని, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయడం సరికాదన్నారు. తడిచెత్త పొడిచెత్త లను డస్ట్ బిన్ ద్వారా వేరుగా ఉంచాలని వ్యర్థాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఈఓఆర్డి గౌస్ మొహిద్దిన్ బాషా,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైసీపీ నాయకుడు జానీ జన్మదిన వేడుకలు



పొన్నూరు ప్రజాపాలన : వైసీపీ నాయకుడు షేక్.జానీ బాష జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఐలాండ్ సెంటర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నాజ్ యూత్ వారు ఏర్పాటు చేసిన బర్త్ డే కేకు ను జానీ బాష కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాజర్ , సల్మాని ,కాలేష ,జాఫర్ ,సుబాని ,పోలిశెట్టి శ్రీనివాసరావు ,ఖాదర్ , దేవరకొండ కోటేశ్వరరావు అభిమానులు ,కార్యకర్తలు ,మిత్రులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారమే గ్రూప్-1 పరీక్షలు: హైకోర్టు



అమరావతి (ప్రజాపాలన) : గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేయాలని ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ దాఖలైన విషయం తెలిసిందే. అయితే గురువారం దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఆ రిట్ పిటిషన్‌ను కొట్టివేసింది. గ్రూప్-1 పరీక్షలను షెడ్యూల్ ప్రకారమే కొనసాగించాలని హైకోర్టు ఉత్వర్వులు జారీ చేసింది. అయితే ఈ నెల 14 నుంచి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించేందుకు గతంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.

## 'తపాలా శాఖ అందరికి వారధిగా ఉంటుంది': వెల్లంపల్లి

విజయవాడ (ప్రజాపాలన) : హిందూ సంప్రదాయాలు, దేవాలయాల పేరుతో పోస్ట్‌కార్డులు ముద్రించడం చాలా సంతోషమని దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. 'పంచారామస్' ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరుతో తపాలా శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పోస్ట్ కార్డులను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తపాలా శాఖా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికి వారధిగా ఉంటుందని తెలిపారు. పంచారామాల దర్శనం కార్తీకమాసంలో ఎంతో పుణ్యమని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న అన్ని దేవాలయాల వలె ఏపీలో ఉన్న దేవాలయాలకు కూడా పోస్టల్ సేవలు వినియోగించుకుంటామని పేర్కొన్నారు. ఒకేసారి వర్చ్యువల్‌గా పంచరామాలు దర్శించడం సంతోషమని తెలిపారు. మహాత్ముల గురించి తెలుసుకోవడం యువతకు చాలా అవసరమని చెప్పారు. చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పంచారామాల పిక్చర్ పోస్టుకార్డులు ప్రారంభిస్తున్నామని, 'ఫిలాటెలీ' అనేది స్టాంపుల సేకరణ అనే హాబీ అని తెలిపారు. ఫిలాటెలిస్టులకు ఈ పంచారామాల పోస్టుకార్డులు ముఖ్యమైన సంపదని పేర్కొన్నారు. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలపై తపాలా శాఖా పోస్టుకార్డులు తయారుస్తోందని చెప్పారు. మహాత్మాగాంధీ 150వ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఐదు ప్రాంతాలపై పోస్టు కవర్లు విడుదల చేశామని తెలిపారు. చారిత్రక ఘట్టాలను డాక్యుమెంట్ చేయడానికి 'ఫిలాటెలీ' అనేది ఓ సాధనమని పేర్కొన్నారు. విజయనగరం సిరిమానోత్సవం పేరు మీద కూడా స్పెషల్ కవర్ చేశామని చెప్పారు. బుధవారం పంచారామాల పోస్టు కార్డులు ప్రారంభిస్తున్నామని, పోస్టుకార్డుపై వేసే డేట్ స్టాంప్ ఈ ఒక్కరోజే ఉంటుందని ఆయన తెలిపారు.

# ఏపీలో ఈ నెల 21 నుంచి రీసర్వే ప్రారంభం



విజయవాడ (ప్రజాపాలన) : భూముల రీసర్వే కచ్చితత్వంతో పూర్తి చేస్తామని సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా లెఫ్టినెంట్ జనరల్ గిరీష్ కుమార్ అన్నారు. మొదటి దశలో భాగంగా ఈ నెల 21న రీసర్వే ప్రారంభవుతుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో రాష్ట్రవ్యాప్తంగా భూములను సమగ్రంగా రీసర్వే చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇందుకోసం సర్వే ఆఫ్ ఇండియాతో బుధవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో గిరీష్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలోనే మొదటిసారిగా ఏపీలో మాత్రమే రీసర్వే జరగనుందని పేర్కొన్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. " పూర్తి ఆధునిక సాంకేతికత ద్వారా రీసర్వే చేపడతాం. ఒప్పందంలో భాగంగా ఏపీ ప్రభుత్వానికి సాంకేతిక సహకారం అందిస్తాం. అత్యాధునిక కెమెరాలు, డ్రోన్లు వినియోగిస్తున్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై 14 వేల మంది సర్వేయర్లకి శిక్షణ ఇవ్వనున్నాం. రీసర్వే చేసి మేం ఇచ్చే మ్యాపులు అన్ని ప్రభుత్వ శాఖలకి ఉపయోగకరంగా ఉంటాయి. సర్వే ఆఫ్ ఇండియాకి ప్రామాణికత అధికం. మూడు దశల్లో కచ్చితత్వంతో రీసర్వే పూర్తిచేస్తాం. జాతీయ మ్యాపులు తయారు చేసే ఏజెన్సీగా సర్వేయర్ ఆఫ్ ఇండియా ఉంది. రీసర్వేకి జీపీఎస్ అనుసంధానం చేసిన డ్రోన్‌తో కొనసాగుతుంది. అయిదు సెంటీమీటర్ల మార్పుతో కచ్చితమైన సర్వే జరుగుతుంది. తిరుపతిలో ఒక ట్రైనింగ్ అకాడమి ఏర్పాటు చేస్తాం. ఛార్టర్డ్ సర్వేయర్లను రాబోయే కాలంలో అందించేందుకు ఈ ట్రైనింగ్ అకాడమీ ఉంటుంది" అని గిరీష్ కుమార్ తెలిపారు.

# వింత వ్యాధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం: హర్షకుమార్



ఏలూరు (ప్రజాపాలన) : ఏలూరులో వింత వ్యాధి తగ్గుముఖం పట్టి, మళ్ళీ విజృంభిస్తోందని మాజీ ఎంపీ హర్షకుమార్ తెలిపారు. బుధవారం ఏబీఎన్‌లో మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితిలో అజాగ్రత్తగా ఉండడం తగదన్నారు. వింత వ్యాధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారుల మధ్య సమన్వయం కొరవడిందని మండిపడ్డారు. అందరిని సమన్వయం చేయడానికి సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సూచించారు. తాగునీరు కలుషితం అయ్యిందని అంటున్నారని.. ప్రభుత్వం తాగునీరు విషయంలో చొరవ తీసుకుని, ప్రజలకు మినరల్ వాటర్ సరఫరా చేయాలని హర్షకుమార్ డిమాండ్ చేశారు.

## జగన్ సొంత గ్రామంలోనే...:దేవినేని ఉమ



విజయవాడ (ప్రజాపాలన) : జగన్ సొంత గ్రామంలోనే మహిళలకు రక్షణ కొరవడిందని మాజీ మంత్రి దేవినేని ఉమ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. పులివెందులలోని పెద్దకుడాలలో దళిత మహిళ అత్యాచారానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విషయం బయటకు రాకుండ చేయడంపై పెడుతున్న శ్రద్ధ మహిళలకు రక్షణ కల్పించడంలో పెట్టాలని సూచించారు. ఘటనపై విచారణ జరిపించి కిరాతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఇళ్ల నిర్మాణ జాప్యంపై విశాఖలో బీజేపీ నిరసన




విశాఖపట్నం (ప్రజాపాలన) : పేదల ఇళ్ల నిర్మాణ జాప్యాన్ని నిరసిస్తూ విశాఖలో బీజేపీ నిరసనకు దిగింది. బుధవారం తాటిచెట్లపాలెం, ఏఎస్ఆర్ నగర్ కాలనీలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు, నగర బీజేపీ నేతలు హాజరయ్యారు. హామీ ఇచ్చిన ప్రకారం తక్షణమే పేదలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు డిమాండ్ చేశారు.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందే: రాజేంద్ర ప్రసాద్




తిరుపతి (ప్రజాపాలన) : రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం ఉన్నా లేకున్నా ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణం నిర్వహించాలని ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఆస్తి విలువను బట్టి మున్సిపల్ పన్ను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాన్నీ వెంటనే రద్దు చేయాలన్నారు. ఇది రాజ్యాంగ వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చుకోవటానికి పన్నులు పెంచుతూ చట్టం తెచ్చిందని... దీనిపై కోర్టులో కేసు వేస్తామని ఆయన చెప్పారు. పంచాయితీ రాజ్ ఛాంబర్ కూడా ఢిల్లీ రైతుల ఉద్యమంలో పాల్గొంటుందన్నారు. దుబ్బాక, హైదరాబాద్ ఎన్నికల ఫలితాల్లాగే తిరుపతిలోనూ పాలక పక్షానికి ఎదురుదెబ్బ తప్పదని రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు.

## మళ్ల విజయప్రసాద్ ఆదేశాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం!

### గుండపు నాగేశ్వరరావు



మల్కాపురం (ప్రజాపాలన) : 40 వ వార్డు ఏకేసీ కాలనీలో 40 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి, వార్డు అధ్యక్షులు గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు ఇచ్చిన కంప్లైంట్ మేరకు సచివాలయం ప్రక్కన ఉన్న నీటి పంపు జీవీఎంసీ వాటర్ సప్లై వారిచే రిపేరు చేయడమైనది ఈ యొక్క కార్యక్రమంలో స్పందన బాబురావు వార్డు యూత్ అధ్యక్షులు వరపల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ విద్యార్థి అమరపిన్ని చానుక్యకి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మెడల్ సర్టిఫికేట్ అందజేసి అభినందించిన మంత్రి అవంతి!



పరవాడ (ప్రజాపాలన) : దేశ పాత్రుని పాలెం గ్రామానికి చెందిన డా.అమరపిన్ని వెంకట రామారావు, సోనా గార్ల కుమారుడు, (కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీ.జే.పి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ డా.కరణంరెడ్డి.నరసింగరావు మేనల్లుడు) అయిన అమరపిన్ని.చానుక్య యు కే జీ నుండి పి.జి వరకు 90 శాతానికి పైగా మార్కులు ఏం గ్రేడ్ సంపాదించినందుకు మరియు 5 సార్లు అంతర్జాతీయ స్థాయి కరాటేలో గెలుపొందిన సందర్భంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించి అభినందన పత్రం పంపించారు. 2021 ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో ఈ అబినందన పత్రం ఇచ్చి అభినందించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు అవంతి.శ్రీనివాస్ పేరు, అమరపిన్ని.చానుక్య పేరు నమోదు చేస్తారని కే.ఎన్.ఆర్ చెప్పారు. చానుక్య చిన్నప్పటి నుండి కష్టపడి చదువుతూ, క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో రానించాడని, ప్రస్తుతం సివిల్స్ కి కోచింగ్ తీసుకుంటున్నాడని, చానుక్య మా కుటుంబానికి కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొనివచ్చాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.కరణంరెడ్డి.నరసింగరావు, చానుక్య నాన్న కరాటే నేషనల్ కోచ్ అమరపిన్ని. వెంకట రామారావు, రైల్వే బోర్డు మెంబరు గోలి.శంకరరావు,కాపునాడు అధ్యక్షులు బి.ఎన్ మూర్తి, సెక్రటరీ రాగవులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా 618 కరోనా కేసులు



అమరావతి (ప్రజాపాలన) : ఏపీలో కరోనా ఇప్పుడిప్పుడే అదుపులోకి వస్తోంది. రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నాయి. కేసులతో పాటు మృతుల సంఖ్య కూడా తగ్గుతూ వస్తోంది. గడిచిన 24 గంటల్లో ఏపీలో కొత్తగా 618 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి 8,73,457కి కరోనా కేసులు చేరాయి. 24 గంటల్లో కరోనాతో ముగ్గురు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 7,045కు చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 5,259 యాక్టివ్ కేసులున్నాయి. కరోనా నుంచి కోలుకుని వివిధ ఆసుపత్రుల నుంచి 8,61,153 మంది డిశ్చార్జ్ అయ్యారు. కరోనాతో కృష్ణా, నెల్లూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒకరు చొప్పున మృతి చెందారు.

## విశాఖ వేదికగా కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నాం

### మంత్రి అనిల్



అమరావతి (ప్రజాపాలన) : ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ సంస్థ రాష్ట్రంలో పురాతన ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని మంత్రి అనిల్‌కుమార్ అన్నారు. విశాఖ వేదికగా కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌కు 73 దేశాల నుండి ప్రతినిధులు హాజరుకాబోతున్నారని వెల్లడించారు.

# గుడ్ మెన్ పేట ప్రజలు మంచినీటి సౌకర్యార్థం రూ. 3.5 కోట్లతో నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం

- అమృత పథకం కింద రూ.20 కోట్లతో గుడివాడ పట్టణ ప్రజలకు ఇంటింటికి తాగునీటి సౌకర్యం.
- డిశంబరు 25న రాష్ట్రంలో 30 లక్షల మంది అర్హులైన లబ్దిదారులకు ఇంటి స్థల పట్టాలను అందిస్తాం
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని)



గుడివాడ, డిశంబరు 9 (ప్రజాపాలన) : గుడివాడ పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా పూర్తి స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) అన్నారు. స్థానిక గుడ్ మెన్ పేటలో రూ. 3.5 కోట్లతో నిర్మిస్తున్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ కు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలసి మంత్రి కొడాలి నాని శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి నభలో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడ్ మెన్ పేట ప్రాంతంలో ఉన్న ట్యాంక్ శిధిలావస్థలో ఉన్నందున స్థానిక ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో రూ. 3.5 కోట్లలో అదే స్థలంలో నూతన ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మిస్తున్నామన్నారు. అప్పటి వరకు ఈ ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు నుండి ఈ ప్రాంత ప్రజలకు తాగునీని అందించాలని



మున్సిపల్ కమీషనరుకు ఆదేశించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత పథకం కింద రూ. 20 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, పరిపాలన అనుమతులు లబించినందున పనులు కూడా చేపట్టడం జరిగిందన్నారు. గుడివాడ నియోజవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మౌలిక సదుపాయల కల్పనకు అడిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిధులు మంజురు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 25 వ తేదీన 30 లక్షల మంది అర్హులైన అక్కచెల్లెమ్మలకు ఇంటి స్థల పట్టాలను అందజేయడం జరగుతుందన్నారు. ఇందులో భాగంగా గుడివాడ పట్టణంలో 8912 టిడ్కో గృహాలకు 3200 ఇల్లకు అసంపూర్తిగా పనులు మిగిలాయని, గత ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలను కూడా కల్పించలేదని అన్నారు. ఈ మొత్తం ఇల్లకు మరల టెండర్లు పిలచి పనులు ప్రారంబించామన్నారు. అదేవిధంగా రూ. 81 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు టెండర్ల ప్రక్రిను ప్రారంభించామని మంత్రి కొడాలి నాని అన్నారు. రానున్న మే మాసానికి 5 వేల ఇళ్లను, మరో నాలుగైదు మాసాల్లో 4 వేల ఇళ్ళను లబ్దిదారులకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం 300 చ.గ. ఇంటికి 500 రూపాయలతో పాటు 2లక్షల65 వేల లోన్ ఇచ్చారని, నేడు మా ప్రభుత్వం వారి నుండి ఒక్కరూపాయి తీసుకొని పూర్తిగా లోన్ రద్దుచేసిన ఇంటిని అందిస్తామన్నారు. 430 చ.గ.ఇంటికి లక్ష రూపాయలకు బదులు 50 వేలు, 360 చ.గ. 50 వేలకు బదులు 25 వేల రూపాయలు కడితే సరిపోతుందని మిగిలిన సొమ్ము ప్రభుత్వం భరిస్తుందన్నారు. దీని వల 4,80 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనపు భారం పడుతుందని మంత్రి కొడాలి నాని అన్నారు. గుడివాడ పట్టణంలో 7700 మందికి ఇంటి స్థల పట్టాలను అందించేందుకు రూ. 94 కోట్ల రూపాయలతో 181 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అర్హులైన అందిరికీ ఇంటి స్థల పట్టాలను అందిస్తామన్నారు. గుడివాడ పట్టణంలో టిడ్కో ఇళ్లు, ఇంటి స్థల పట్టాల మొత్తం 17 వేలమంది లబ్దిదారుకు అందించడం జరుగుతుందన్నారు. డిశంబరు 25 నుండి ఇంటి స్థల పట్టాలను అందించి సెంటు స్థలంలో ప్రభుత్వమే 2 లక్షల రూపాయలతో ఇంటిని నిర్మించి లబ్దిదారునికి అందిస్తుందన్నారు. మార్చి నెలాఖరు నాటికి 8912 ఇళ్ళను పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఆర్ అండ్ బి ద్వారా రూ. 10 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అమృత పథకం క్రింద పేజ్ ఒన్, పేజ్ త్రీలలో చేపట్టిన పనులు జరుగుతున్నాయని ఇంటించికీ మంచినీటిని అందించే ప్రక్రియ శరవేగంగా జరుగుతుందని మంత్రి కొడాలి నాని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోనప్పటికీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా అమ్మఒడి, జగనన్నతోడు, ఆసరా, నాడు-నేడు, రైతుభరోసా, జగనన్న విద్యాదీవెన్, వసతిదీవెన వంటి పలు పథకాలను నేరుగా లబ్దిదాగారుల అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మనమందరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిజేద్దామన్నారు. స్థానిక నాయకులు మండలి హనుమంతరావు మాట్లాడుతూ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ముఖ్యమంత్రిని మెప్పించి గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి ఎక్కువ నిధులు తెస్తున్నారన్నారు. మంత్రి గారి చొరవతో నేడు మనం నూతన మంచినీటి ట్యాంక్ ను నిర్మించుకుంటున్నామన్నారు. ఏరియా ఆసుపత్రి అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోగవర్గ అభివృద్ధికి మంత్రి కొడాలి నాని విశాంత్ర లేకుండా పనిచేస్తున్నారని, అదేతరహాలో నియోజకవర్గ అభివృద్ధి నిధులు సమకూర్చుతున్నారన్నారు. సభకు అధ్యక్షత వహించిన వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను మాట్లాడుతూ అమృత పథకం క్రింద 3.5 కోట్లతో ఈ ప్రాంత ప్రజలకు మంచినీటి ట్యాంకు నిర్మాణానికి మంత్రి శ్రీ కొడాలి నాని కృషి చేసారని తెలిపారు. ముందుగా మంత్రి కొడాలి నాని దేశ మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటి సుబ్రహ్మణ్యం(చంటి), మాజీ కౌన్సిలర్ పొట్లూరి వెంకట కృష్ణారావు, రూరల్ మండల కన్వీనర్ మట్టాజాన్ విక్టర్, వైఎస్ఆర్ సీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు మాదాసు వెంకట లక్ష్మి, గుడ్మెన్పేట వైసిపి ప్రముఖులు మామిళ్ల ఎలీషా, మామిళ్ల రాజేష్, కాంట్రాక్టరు సూర్య ప్రకాశరావు, మున్సిపల్ కమిషనరు సంపత్ కుమార్, మాజీ కౌన్సిలర్సుజ్యోతుల సత్యవేణి, ప్రభోధరాణి, అల్లం సూర్య ప్రభ, వెంపటి సైమన్, అల్లం రామ్మోహనరావు, దైవజనులు మందా సువర్ణబాబు, బాలసాని ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# రామనపూడి-చిరిచింతల రోడ్డులో నివాసముంటున్న పేదలకు ఇబ్బందులు లేకుండా చూస్తా

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 9 (ప్రజాపాలన) : గుడివాడ రూరల్ మండలం రామనపూడి-చిరిచింతల రోడ్డులో నివాసముంటున్న పేదలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం రామనపూడి గ్రామంలో రోడ్డు మార్జిన్‌లలో నివాసముంటున్న పేద మహిళలు మంత్రి కొడాలి నానిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా రామనపూడి- చిరిచింతల రోడ్డుకు ఎడమవైపు మార్జిన్‌లో ఇళ్ళు నిర్మించుకుని నివశిస్తున్నామన్నారు. ఇళ్ళపట్టాలు లేవని, కనీసం పొజిషన్ సర్టిఫికెట్లను కూడా ఇవ్వడం లేదన్నారు. ఆర్‌అండ్‌బీ, జడ్పీ అధికారులు కూడా అభ్యంతరాల పేరుతో పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలని వారు కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని వీఆర్వో కేవీఎస్ఆర్ మూర్తిని పిలిపించారు. పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడానికి గల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు మార్జిన్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి ఆర్‌అండ్‌బీ, జడ్పీ అధికారులు అభ్యంతరాలు తెలియజేస్తున్నారని, రోడ్డు విస్తరణ జరిగినపుడు ఇబ్బందులు వస్తాయని అంటున్నారని తెలిపారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ పేదలు నిర్మించుకున్న ఇళ్ళలో ఉండడానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చే విషయాన్ని ఆర్‌అండ్‌బీ, జడ్పీ శాఖల అధికారులతో మాట్లాడతానని మంత్రి కొడాలి నాని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, నాయకులు పాలడుగు రాంప్రసాద్, పొట్లూరి వెంకట కృష్ణారావు, పాలేటి చంటి, గొర్ల శ్రీను, మట్టా జాన్‌విక్టర్, చిన్నిసత్యదుర్గాప్రసాద్, గొర్రె పాండురంగారావు, మేకల సత్యనారాయణ, మసిముక్కు ఆంజనేయులు, మసిముక్కు నరసింహారావు, మీగడ మురళి, విజయవాడ ప్రాజెక్ట్స్ డివిజన్ పంచాయతీరాజ్ ఇఇ ఎన్‌వీ రమణరావు, డీఈ రవికుమార్, ఏఈ వల్లభనేని సూరిబాబు, ఎండీవో ఎ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, వీఆర్వో కేవీఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలో రూ.100కోట్లతో రోడ్లు, డ్రైన్లను నిర్మిస్తున్నాం

- పట్టణానికి మరో రూ.100కోట్ల నిధులను తీసుకువచ్చా
- అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తున్న సీఎంకు కృతజ్ఞతలు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 9 (ప్రజాపాలన) : గుడివాడ నియోజకవర్గంలో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ. 100కోట్లతో అంతర్గత రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. బుధవారం గుడివాడ రూరల్ మండలంలోని విజయవాడ ప్రాజెక్ట్స్ డివిజన్ పరిధిలో రూ. 4.35కోట్ల వ్యయంతో నిర్మించే జీసీహెచ్ఎన్ రహదారి నుండి రామనపూడి వయా నూజెళ్ళ, చిరిచింతల వెళ్ళే బీటీ రోడ్డును ఆయన ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో దాదాపు రూ. 6కోట్లతో నందివాడ, గుడివాడ రూరల్ మండలాల్లోని పోలుకొండ, దండిగానపూడి, రామాపురం, దొండపాడు, సైదేపూడి గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలను చేపట్టామన్నారు. వీటిని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం జగన్మోహనరెడ్డి గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అడిగినన్ని నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. ఎన్డీపీ నుండి గుడివాడ నియోజకవర్గంలోని డోకిపర్రు మీదుగా నిడుమోలు సెంటర్ నుండి కవుతరం వరకు రూ. 31కోట్లతో నిర్మించే రోడ్డుకు టెండర్లను పిలిచామన్నారు. వచ్చే వారం, పదిరోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. అలాగే నందివాడ మండలం పుట్టగుంట నుండి ఒద్దులమెరక వరకు డబుల్ రోడ్డుగా మారుస్తామన్నారు. గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా నూతన భవన నిర్మాణానికి రూ. 10.28కోట్లను మంజూరు చేయించామన్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగిస్తున్నామన్నారు. గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ సమస్య దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోందన్నారు. మంత్రి పదవి చేపట్టిన వెంటనే బస్టాండ్‌ను నిర్మించాలని సీఎం జగన్మోహనరెడ్డిని కోరగా రూ. 22కోట్ల ప్రభుత్వ నిధులను మంజూరు చేశారన్నారు. త్వరలో బస్టాండ్ నిర్మాణాన్ని కూడా పూర్తిచేసి గుడివాడ పట్టణ, పరిసర ప్రాంత ప్రయాణీకులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. గుడివాడ-విజయవాడ ప్రధాన రహదారిలో పెదపారుపూడి వరకు రివిట్‌మెంట్ వాల్, 10మీటర్ల రోడ్డుకు రూ. 16కోట్ల నిధులను మంజూరు చేయించానన్నారు. గుడివాడ పట్టణానికి రూ. 100కోట్ల నిధులను ఆర్‌అండ్‌బీ, ప్రభుత్వం నుండి విడుదల చేయించానని తెలిపారు. నియోజకవర్గంలో గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. పేదప్రజలకు ఇళ్ళపట్టాలివ్వాలని అడిగితే రూ. 94కోట్లను సీఎం జగన్మోహనరెడ్డి ఇచ్చారని, ఈ నిధులతో 181ఎకరాల భూమిని కొనుగోలు చేశామన్నారు. దివంగత రాజశేఖరరెడ్డి గుడివాడ రూరల్ మల్లాయిపాలెం పరిధిలో కొనుగోలు చేసి ఇచ్చిన 77ఎకరాల్లో దాదాపు 3,200ఇళ్ళను ప్రారంభించారని, వీటిని పూర్తి చేస్తున్నామని, మిగతా ఇళ్ళకు కూడా టెండర్లు పిలిచి ప్రారంభించామన్నారు. టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు రూ. 81కోట్లతో టెండర్లను పిలిచామన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఏ అవసరాలున్నా సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్తున్నానని, నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను చేపట్టాలని ఆదేశిస్తున్నారని, గుడివాడ పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు మంత్రి కొడాలి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, నాయకులు పాలడుగు రాంప్రసాద్, పొట్లూరి వెంకట కృష్ణారావు, పాలేటి చంటి, గొర్ల శ్రీను, మట్టా జాన్‌విక్టర్, చిన్నిసత్యదుర్గాప్రసాద్, గొర్రె పాండురంగారావు, మేకల సత్యనారాయణ, మసిముక్కు ఆంజనేయులు, మసిముక్కు నరసింహారావు, మీగడ మురళి, విజయవాడ ప్రాజెక్ట్స్ డివిజన్ పంచాయతీరాజ్ ఇఇ ఎన్‌వీ రమణరావు, డీఈ రవికుమార్, ఏఈ వల్లభనేని సూరిబాబు, ఎండీవో ఎ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, వీఆర్వో కేవీఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రామనపూడిలో ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురండి

### ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు మంత్రి కొడాలి నాని ఆదేశం



గుడివాడ, డిసెంబర్ 9 (ప్రజాపాలన) : గుడివాడ రూరల్ మండలం రామనపూడిలో ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకు రావాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రామనపూడి-చిరిచింతల రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రి కొడాలి నానిని రామనపూడి గ్రామస్థులు కలిశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య ఉందని, దీన్ని పరిష్కరించాలని కోరారు. బోర్ల ద్వారా వచ్చే నీరు ఉప్పగా ఉంటోందని, నాలుగేళ్ళ కిందట పంచాయతీ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఆర్వో ప్లాంట్‌ను నిరుపయోగంగా ఉంచారన్నారు. పంచాయతీకి నిధులు లేకపోవడం వల్ల ఆర్వో ప్లాంట్ ద్వారా నీటిని సరఫరా చేయడం లేదన్నారు. రామనపూడి శివారున ఉన్న తట్టివర్రు గోశాల దగ్గర నుండి ప్రతిరోజూ నీటిని తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి కొడాలి నాని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావుతో మాట్లాడారు. పంచాయతీలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చి రామనపూడి గ్రామస్థులకు సురక్షిత మంచినీటిని అందేలా చూడాలన్నారు. చెరువు దగ్గర ఫిల్టర్లను ఏర్పాటు చేసేందుకు జలజీవన్ మిషన్ పథకం కింద రూ. 45లక్షల నిధులు విడుదల కానున్నాయని చెప్పారు. ఈ నిధులు విడుదలైన వెంటనే ఫిల్టర్ల ద్వారా చెరువు నీటిని గ్రామస్థులకు అందించడం జరుగుతుందని మంత్రి కొడాలి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, నాయకులు పాలడుగు రాంప్రసాద్, పొట్లూరి వెంకట కృష్ణారావు, పాలేటి చంటి, గొర్ల శ్రీను, మట్టా జాన్‌విక్టర్, చిన్నిసత్యదుర్గాప్రసాద్, గొర్రె పాండురంగారావు, మేకల సత్యనారాయణ, మసిముక్కు ఆంజనేయులు, మసిముక్కు నరసింహారావు, మీగడ మురళి, విజయవాడ ప్రాజెక్ట్స్ డివిజన్ పంచాయతీరాజ్ ఇఇ ఎన్‌వీ రమణరావు, డీఈ రవికుమార్, ఏఈ వల్లభనేని సూరిబాబు, ఎండీవో ఎ వెంకటరమణ, వీఆర్వో కేవీఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శాంపిల్స్ సేకరణ..పెరుగుతున్న డిశ్చార్జ్‌లు



పశ్చిమగోదావరి (ప్రజాపాలన) : ఏలూరులోని దక్షిణపు వీదిలో ఢిల్లీ ఎయిమ్స్ వైద్య నిపుణుల బృందం పర్యటన కొనసాగుతోంది. వ్యాధి బారినపడి ఇప్పటికే డిశ్చార్జి అయి ఇంటి వద్ద ఉన్న బాదితుల వివరాలను వైద్యుల బృందం అడిగి తెలుసుకుంది. త్రాగునీటి సాంపిల్స్తో పాటు భాదితుల రక్తనమూనాలను కేంద్ర బృందం సేకరిస్తుంది. మరో వైపు వింతలక్షణాలతో అస్వస్థతకు గురైన వారిలో 22 మందిని ఏలూరు వైద్యులు విజయవాడకు పంపారు. ప్రత్యేక వార్డులో పెట్టి వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. 48 గంటల పాటు అబ్జర్వేషన్ అనంతరం ఇద్దరిని డిశ్చార్జ్ చేశారు. మిగతావారి ఆరోగ్య పరిస్థితి నిలకడ గానే ఉందని, అందరూ కోలుకుంటున్నట్లు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి సుహాసిని తెలిపారు. విజయవాడకు వచ్చిన వారిలో రెండోసారి వ్యాధి లక్షణాలు కనిపించలేదని, భయం ,మానసిక వత్తిడి వల్ల కొంతమంది ఇబ్బందికి గురయ్యారని పేర్కొన్నారు. ఈ అంశంపై మానసిక వైద్యనిపుణులు కూడా కేస్ స్టడీ చేస్తున్నట్లు వివరించారు. రౌండ్ ది క్లాక్ వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని చెప్పారు. అస్వస్థతకు గురైన వారి బ్లడ్ ,యూరిన్ ,స్పైనల్ శాంపిల్స్ పరీక్షలకు పంపామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు.

# మాది సహనంతో కూడిన సమర్థత కలిగిన ప్రభుత్వం

### ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి




న్యూఢిల్లీ : తమది సహనంతో కూడిన సమర్థత కలిగిన ప్రభుత్వమని, ప్రచారం చేసుకునే ప్రభుత్వంకాదని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ప్రజలు పని జరిగిందా లేదా అని చూస్తారు తప్ప ఆర్భాటం కాదన్నారు. శంకుస్థాపనల కోసం కాకుండా ప్రారంభోత్సవాలు చేయడం తమ లక్ష్యంగా పేర్కొన్నారు. టీడీపీ నేతలు సబ్జెక్ట్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని, గత ప్రభుత్వం ఆర్భాటంతో, ఆత్రుతతో, అసమర్థత తో పని చేసిందని విమర్శించారు. బుధవారం పౌర విమానయాన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.." కర్నూలులోని ఓర్వకల్లు ఎయిర్ పోర్టు కమర్షియల్ ఆపరేషన్‌కు సిద్ధంగా ఉంది. కమర్షియల్ ఆపరేషన్‌కు సంబంధించిన అనుమతుల గురించి కేంద్రంతో మాట్లాడాను. ఓర్వకల్లు ఎయిర్ పోర్టు త్వరలో ప్రారంభోత్సవం చేస్తాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు సంబంధించిన షిఫ్టింగ్, టెక్నికల్ అంశాలపై మాట్లాడాం. అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది. సివిల్ ఏవియేషన్‌కు సంబంధించిన పనులన్నీ ఓ కొలిక్కి వచ్చాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపన కూడా త్వరలోనే జరుగుతుంది" అని అన్నారు.

# 'పక్కాగా సరిహద్దులో రాళ్లు వేస్తాం'

విజయవాడ (ప్రజాపాలన) : ప్రతి భూ యజమాని, రైతుకు టైటిల్ హక్కుతో డిజిటల్ పత్రాలు ఇస్తామని సర్వే జనరల్ ఆఫ్ ఇండియా గిరీష్‌కుమార్ తెలిపారు. సర్వే డివిజన్ నెంబర్‌తో పాటు యూనిక్ నెంబర్ ఉంటుందన్నారు. ప్రతి స్థలం, పొలంలో పక్కాగా సరిహద్దులో రాళ్లు వేస్తాం..డ్రోన్ సర్వే ద్వారా మ్యాప్ రూపొందించి అన్ని గ్రామాలకు ఇస్తామని పేర్కొన్నారు.

# ఈనెల 21 నుంచి ఏపీలో భూముల రీ సర్వే: ఉషారాణి



అమరావతి (ప్రజాపాలన) : ఈనెల 21 నుంచి జూన్ వరకు భూముల రీ సర్వే కొనసాగుతుందని రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉషారాణి తెలిపారు. మీడియాతో ఆమె మాట్లాడారు. 'భూముల రీ సర్వే కోసం ప్రభుత్వం రూ. 968 కోట్లు కేటాయించింది. బ్రిటిష్ కాలంలో ఈ భూముల సర్వే జరిగింది. ఆధునిక పరిజ్ఞానంతో ఎటువంటి తేడా లేకుండా భూమి హక్కులు నిర్ధారణ జరుగుతుంది. జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడు నుంచి భూ సర్వే కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఉన్న చాలా భూ వివాదాలు పరిష్కారం అవుతాయి. తమ భూమి ఇది అనే హక్కు అధికారికంగా కలుగుతుంది. ఎటువంటి అనుమానాలు లేకుండా భూములు కొనుగోలు చేయవచ్చు. ప్రతి స్థలంలో సరిహద్దు రాళ్లు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. సీఎం సమక్షంలో రాళ్లు ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు' అని ఉషారాణి చెప్పారు. 'ఫారెస్ట్ భూములు మినహా... అన్ని రకాల భూములను రీ సర్వే చేస్తున్నాం. సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ముందుకు వచ్చిన సంస్థకు ప్రభుత్వం ఒప్పందం ప్రకారం డబ్బు చెల్లిస్తుంది. గ్రామాలు, పట్టణాలు, నగరాలలో సర్వే కొనసాగుతుంది. ప్రతి మండలంలో మొబైల్ వ్యాన్ పెడుతున్నాం... సర్వేలో తేడా వస్తే.. అక్కడ ఫిర్యాదు చేయవచ్చు. తమ స్థలాలు ఏదో అయిపోతాయనే ఆందోళన వద్దు. రాష్ట్రంలో మూడు విడతలుగా ఈ సర్వే కొనసాగుతోంది' అని ఉషారాణి స్పష్టం చేశారు.

# తూళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని రైతులు ఫిర్యాదు



అమరావతి (ప్రజాపాలన) : తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని రైతులు పిర్యాదు చేశారు. ఆదివారం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో జరిగిన ఘటనపై రైతులు పోలీసులను ఆశ్రయించారు. రాళ్లు వేయడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు తమ శిబిరంపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం రైతులు మీడియాతో మాట్లాడారు. ఇంటి ఇంటికి అమరావతి కార్యక్రమం నిర్వహిస్తుంటే తమపై రాళ్లు వేశారని వాపోయారు. తమపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలనే డిమాండ్‌తో దీక్ష చేస్తున్న శిబిరంపై రాళ్లదాడి జరిగింది. ఉద్దండరాయునిపాలెంలోని దీక్షా శిబిరంపై ఆదివారం సాయంత్రం ఈ దాడి జరిగింది. గ్రామంలో ఇంటింటికీ అమరావతి కార్యక్రమం నిర్వహిస్తున్న మహిళలను.. మూడు రాజధానులకు మద్దతుగా దీక్ష చేస్తున్న శిబిరానికి చెందిన వ్యక్తులు అడ్డుకుని దాడికి యత్నించారు. భయంతో మహిళలు అమరావతి దీక్షా శిబిరంలోకి వెళ్లారు. అయినా మహిళపై రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు.

## 27 వర్ధంతి సందర్భంగా, మాజీ సైనికులు, కుటుంబ సభ్యులు నివాళులు! పూతి వెంకట రెడ్డి

### భారత్,పాకిస్తాన్ యుద్ధంలో వీరోచిత సైనిక వీరుడు, జయహో సైనిక! మాజీ ఆర్మీ జవాన్, పూతి గురుమూర్తి రెడ్డి



విశాఖపట్నం (ప్రజాపాలన) : పాకిస్తాన్, భారత దేశ సరిహద్దుల్లో 1971 సంవత్సరంలో జరిగిన పాకిస్తాన్, భారతదేశ యుద్ధంలో అడవులలో, కొండలు,గుట్టలు, వాగులలో, రాత్రనక పగలనక, సుమారుగా మూడు నెలలు జరిగిన యుద్ధ కాల్పులలో ఎంతో మంది భారత సైనికులు యుద్ధంలో మరణించగా, మరికొంత మందికీ గాయాలు కాగా, ప్రాణాలతో బతికి బయటపడ్డారు, అందునా కారడవులలో కాల్పుల్లో గాయపడి వారం రోజులు వాగు ప్రక్కన తిండి, బట్ట లేక అనారోగ్యంతో అర్ధ ఆయుష్షు తో ఉన్న వీరునికి సహచర భారత్ ఆర్మీ జవాన్లు ఆర్మీ యుద్ధ హెలికాప్టర్లలో వచ్చే రక్షించి ఈ ప్రపంచానికి మరో జన్మ గా పరిచయమైన ఒక యుద్ధ వీరుడు! అతడే, ఆయనే ఆంధ్ర ప్రదేశ్,విశాఖపట్నం, పెదగంట్యాడ, సిద్దేశ్వరము గ్రామమునకు చెందిన పూతి గురుమూర్తి రెడ్డి, ఆనాటి యుద్ధ వీరునిగా బయటపడి మద్రాస్ రేజ్ మెంట్ నుంచి ఆర్మీ ఎం హెచ్ ఆస్పత్రి నుంచి విజయవంతం ప్రాణాలతో డిశ్చార్జి వై తన స్వగ్రామానికి తిరిగి సురక్షితంగా రావడం యావత్ కుటుంబ సభ్యులు అందరికీ సంతోషమే కాకుండా విశాఖపట్నానికి ఆయన డిగ్నిటీ, ఆయన డిసిప్లేన్, ఆయనే ఒక రోడ్ మోడల్ ఐ కాన్, ఎంతో మందికి ఆదర్శంగా, ఎంతో మందికి సహాయ సహకారాలు అందించి, తాను ఒక నీతి నిజాయితీకి మారు పేరు గా నిలవడం మనందరికీ గర్వకారణం ఆయనే మన ఎక్స్ సర్వీస్ మెన్ రిటైర్డ్ ఆర్మీ సైనికులు పూతి గురుమూర్తి రెడ్డి, జయహో సైనిక! ఆయన జననం 02-06-1947 మరణం 09-12-1993, 27 వర్ధంతి గా జరుపుకుంటున్న కుటుంబ సభ్యులందరికీ ఇవే మా సైనిక జోహార్లు అంటున్న విశాఖపట్నం సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు, భార్య,బుల్లెమ్మా, కుమారుడు, కోడలు పూతి వెంకట్ రెడ్డి, గాయకుడు అండ్ జర్నలిస్ట్, కుమార్తె, అల్లుడు పుచ్చా లక్ష్మి (పోలికొండ) రమణ రెడ్డి, మనమల్లు, మనవరాలు అప్పలరెడ్డి, దుర్గ, సంగీత్, ఇళయరాజా రెడ్డి మొదలగు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రజకులను కించపరిచే వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదు, జిల్లాఅధ్యక్షుడు జాగరపు!



గాజువాక (ప్రజాపాలన) : శ్రీనగర్ లో అప్పికొండ అచ్చియమ్మ భర్త అప్పికొండ నాగరాజు గత 30 సంవత్సరాలుగా రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇంటి స్థలం 52 గజాలు కొంత స్థలం ఆక్రమించారని బాధితులు చెప్పారు ఇదేవిధంగా వారు జీవనం సాగిస్తున్న లాండ్రి బల్ల,ఇస్త్రీ పెట్టి ధ్వంసం చేసి మరియు కులం పేరుతో దుర్భాషలు ఆడుతున్నారని ఇదేవిధంగా ఇల్లు మెట్లు కూడా సగం వరకు దౌర్జన్యంగా పగలగొట్టారు దీనికి నిదర్శనంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్, గాజువాక తహశీల్దారుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే వారు నష్టపోయిన వృత్తి సామాగ్రి, ఇంటి పైకప్పు మీద వెళ్ళడానికి మెట్లు, 52 గజాల స్థలం వాళ్ళకి ఇచ్చిన పట్టా బాల్ తలనెప్పి చాలని డిమాండ్ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాకిరేవు రజక సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు జాగరపు శ్రీను, అప్పికొండ నాగరాజు, చలపాక అప్పారావు, మహిళలు, జిల్లా రజక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'అవినీతి రహిత,పారదర్శక పాలన జరిగిన నాడే ప్రజలకు సత్వర న్యాయం చేకూరుతుంది, ఏడిసి ఛైర్మన్ బలిరెడ్డి!



గాజువాక (ప్రజాపాలన) : అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అగనంపూడి నిర్వాసితుల కాలనీ కొండయ్యవలస గ్రామం మండల ప్రజా పరిషత్(ఎంపీపీ)పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో అగనంపూడి అభివృద్ధి కమిటీ(ఏడీసీ)ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల నాటి నుండే నీతి నిజాయితీతో పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు విద్యా,బుద్దులను నేర్పిననాడు ఉజ్వల భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తయారవుతారు అని అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతున్నాయి అన్ని రంగాలలో అవినీతి లేకుండా పారదర్శకంగా సమాజం బాగుపడుతుందని అన్నారు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి.యు మనోరంజని మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ 2003 సంవత్సరంలో అంతర్జాతీయ అవినీతి దినోత్సవంను ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగిందని వాటి ప్రమాణాలను సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరు అవలంబించాలని కోరారు, వైయస్ఆర్సీపీ నాయకులు బలిరెడ్డి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కే అప్పారావు, శ్రీమతి.ఏం రాణి,విశ్రాంతి ఉక్కు అధికారులు విందుల వరహాలు, కారుకొండ బాబురావు, అంగన్వాడీ ఉపాధ్యాయులు శ్రీమతి.బలిరెడ్డి గంగాదేవి, శ్రీమతి.ఆకుల విజయ పాఠశాల ఎస్ఎంసి వైస్-చైర్మన్ శ్రీమతి.పినపాక వెంకటలక్ష్మి మహిళా మండలి నాయకురాలు శ్రీమతి.దొడ్డి జయలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇదేమి భూ కబ్జాలు గురు!

### టీడీపి మండల అధ్యక్షుడికి నోటీసులు జారీ




అరకులోయ (ప్రజాపాలన) : అరకు వ్యాలీ పట్టణంలో భూ భకాసురులు భూముల్ని మింగేస్తున్నారు!ఎక్కడ ప్రభుత్వ జాగా కనబడితే చాలు ఈజీగా పదవులుండిన కాలంలో పాగా వేసేశారు, వివరాలు లోకి వెళితే అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని అందిన పిర్యాదు మేరకు టీడీపీ మండల అధ్యక్షుడు శెట్టి. బాబురావుకు అధికారులు నోటీసులు జారీ చేశారు.అరకులోయ పాత పెట్రోల్ బంకు ఎదురుగా ఆంజనేయ స్వామి గుడి సమీపంలో రోడ్డు పక్కన గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి మూడంతస్తుల్లో భారీ హోటల్ నిర్మాణాన్ని చేపడుతున్నారని,రాజధాని కూడలి జ్యోతి సినిమా హాలు సమీపంలో జంగిల్ విల్ల లాడ్జి ఎదురుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాణిజ్య సముదాయాల నిర్మాణ పనుల కొరకు బాబురావు ఇటీవల కాలంలో ప్రారంభించారని,స్థానికులు తెలిపారు.ఈ రెండు నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేవని,స్థానికుల నుంచి అందిన పిర్యాదు మేరకు పెదలబుడు,పద్మపురం పంచాయతీల అధికారులు నోటీసులు జారీ చేశారు.సర్కార్ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి.బాబురావుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## వికలాంగుల మరియు అంగవైకల్య కేంద్రానికి బొడ్డ గోవింద్ ఆర్థిక సాయం



గాజువాక నియోజకవర్గం (ప్రజాపాలన) : బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు 87 వార్డు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డ గోవింద్ ఆర్థిక సహాయంతో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ప్రధమ కుమారుడు తిప్పల వంశీ రెడ్డి పుట్టినరోజు శుభసందర్భంగా వడ్లపూడి ఆర్ ఎచ్ కాలనీ భవితా చిన్నపిల్లల వికలాంగుల మరియు అంగవైకల్య కేంద్రంలో సుమారు అక్షరములా 20,000 వేల రూపాయలు విలువగల జారుడుబల్ల, ఉయ్యాలా, కుర్చీలు, మరియు 80 మంది పిల్లలకు మధ్యాన్నం భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి కార్పొరేషన్ అఖిల గాండ్ల తెలుకల డైరెక్టర్ చిత్రాడ కనకసుర్య పద్మావతి, వార్డు అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ, ఎల్ ఐ సి నాయుడు, తిలక్ రాజు, పిన్నింటి సంతోష్,ద్వారపూడి బ్రమ్మం, సారిపల్లి గణపతి, సారిపల్లి సత్యవతి, కణితి వెంకటరమణ, ఈర్ని వెంకటరావు, గెద్దాడ నాగరాజు, గురుగుబెల్లి అప్పలస్వామి, ఎన్ శంకరరావు,సుంకర అప్పలరాజు, శ్రీకాంత్, బొడ్డ గోవిందరావు, మళ్ల సతీష్, మళ్ల అజయ్, కణితి యోబు, రమణ, రంజిత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీల పేరిట భూ రిజిస్ట్రేషన్లు తక్షణమే ఆపాలి

### ఏపీ జెఏసి నాయకులు, రామరావు దొర



విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖ ఏజెన్సీ పర్యాటక రంగానికి కన్వీనర్ స్వర్గదామయినా అరకు,అనంతగిరి, డుంబ్రిగుడ తోపాటు పలు మండలాల్లో పెద్ద ఎత్తున ఆదివాసుల పంట భూములు పరాయీకరణకు గురవుతుందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్ రామరావు దొర ప్రకటనలో భాగంగా అన్నారు. ముఖ్యంగా మైదాన ప్రాంత షెడ్యూల్ తెగల పేరిట ఈ భూ రిజిస్ట్రేషన్ లు ఎక్కువగా జరుగుతున్నట్టు గుర్తించడం జరిగింది.ఇది ఐదో షెడ్యూల్, 1/70 భూ బదలాయింపు నిషేధ చట్ట నిబంధనల ఉన్న ప్రాంతం కావడంతో ఆదివాసుల భూమిని గిరిజనేతరులకు బదలాయించడానికి వీలు లేదు.అయితే షెడ్యూల్డ్ తెగలు అన్న నెపంతో మైదాన ప్రాంత తెగల పేరిట రిజిస్ట్రేషన్లు దందా నడిపిస్తున్నారు.మొదట లంబాడి,ఎరుకుల వంటి మైదాన ప్రాంత తెగల పెరిటా రిజిస్ట్రేషన్ లు కానిచ్చి, ఆ తరువాత బినామీలగా ఉంటూ పెట్టుబడిదారి సంస్థలకు/వ్యక్తులకు అప్ప చెపుతున్నారు. కానీ ఈ కులాలు ఎస్టీలుగా గుర్తించకుండా ముందునుండే (1970) 1/70 భూబలాయింపు నిషేధ చట్టం ఉంది.ఈ ప్రక్రియ ఇలాగే కొనసాగితే స్థానిక ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరగడం తద్యం.మైదాన ప్రాంత తెగల యొక్క ఆర్థిక సామాజిక బలబలాలు చూసుకొని రాజకీయ పార్టీలు కూడా వారినే అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో రెవెన్యూ అధికారులపై ఒత్తిడి చేసి మరీ భూ రిజిస్ట్రేషన్ల దందా నడిపిస్తున్నారు. రేపో, మాపో, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి కూడా మైదాన ప్రాంత వాసికే కట్టబెట్టే పరిస్థితులు కనబడుతుంది.ఇప్పటికే జేఏసీ చేపట్టిన అక్రమకట్టడాల నిర్మూలన కార్యక్రమానికి ఆదివాసులను బినామీలుగా అడ్డం పెట్టుకొని కాపాడుకుంటున్న ఆదివాసేతరులకు, మైదాన ప్రాంత ఎస్టీల పేరుతో కొనసాగుతున్న భూ రిజిస్ట్రేషన్లు ప్రక్రియ మరింత దోహదపడుతుంది. కావున ఇప్పటికే ఆదివాసేతరుల పేరిట ఉన్న భూములపై ప్రభుత్వమే సుమోటోగా కేసులు నమోదు చేసి ఆ భూములను ఆదివాసులకు అప్పగించాలి. అలాగే మైదాన ప్రాంత షెడ్యూల్ తెగల పేరిట జరుగుతున్న భూ రిజిస్ట్రేషన్ ల దందా తక్షణమే నిలుపుదల చేసి, ఇది వరకు జరిగిన రిజిస్ట్రేషన్ల అన్నిటికి విచారణ జరిపించి రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ డిమాండ్ చేస్తుంది. వీరికి స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన ప్రజలు కూడా సహకరించవద్దని కోరాడం జరుగుతుంది.

## తిప్పల వంశీరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు




విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక 66 వ వార్డు అభ్యర్థి అధ్యక్షుడు షౌకత్ అలీ ఆధ్వర్యంలో బుధవారం యువనేత విశాఖపట్నం జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు తిప్పల వంశీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లి ఇంకా ఉన్నత పదవులు రావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సెక్రటరీ కుప్పిలి సత్యన్నారాయణ, వార్డు మైనారిటీ ప్రెసిడెంట్ ఫజులు రెహమాన్, ఆరిఫ్ బాయ్, మున్వర్ బాయ్, ఖలీల్ రెహమాన్, మదీనా బాబు, రబ్బాని, అజయ్, సంతోష్, హసన్, ఖలీల్ రెహమాన్, తదితర వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నకిలీ విదేశీ కరెన్సీ చలామణికి యత్నం

### నలుగురు వ్యక్తులు అరెస్టు! ఈస్ట్ ఏసిపి, హర్షిత చంద్ర



విశాఖపట్నం (ప్రజాపాలన) : నకిలీ విదేశీ కరెన్సీని చలామణి చేసేందుకు యత్నించిన నలుగురు సభ్యుల ముఠాను విశాఖ పోలీసులు అరెస్టు చేశారు, ఈస్ట్ ఏ సి పి ఎస్.ఆర్ హర్షిత చంద్ర మంగళవారం పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దుంపా దుర్గాప్రసాద్, గంపల గిరిచరణ్, గుబ్బల దుర్గాప్రసాద్, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన గుబ్బల శ్రీనివాస్ మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో నగరంలోని డైమండ్ పార్కు సమీపంలో గల హోటల్లో ఒక పార్టీతో సమావేశమయ్యారు. తమ వద్ద ఒక మిలియన్ విలువ చేసే యూరో విదేశీ కరెన్సీ ఉందని, అది ప్రస్తుతం మన దేశంలో రూ.8.4 కోట్ల విలువ చేస్తుందని, డబ్బు అత్యవసరం కావడంతో కోటి రూపాయలకు ఇచ్చేస్తామంటూ డీల్ మాట్లాడుకున్నారువిదేశీ నోటుతో పాటు అది చెల్లుబాటు అయ్యేలా సర్టిఫికెట్ కూడా ఇస్తామని నమ్మబలికారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో సరిగ్గా డీల్ కుదుర్చుకునే సమయానికి దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి నకిలీ విదేశీ యూరో కరెన్సీ నోటును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నలుగురినీ అరెస్ట్ చేసి విచారిస్తున్నామని, విదేశీ కరెన్సీ పేరిట మోసం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని నగరవాసులను ఏసీపీ హెచ్చరించారు.

## గంజాయిని పట్టుకున్న సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు



గాజువాక (ప్రజాపాలన) : షీలానగర్ వద్ద గంజాయిని పట్టుకున్న సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు సుమోలో 15 కేజీ గంజాయిని తరలించినట్లు పక్కా సమాచారంతో దాడులు. గంజాయితో పాటు నలుగురిని అదుపులోకి తీసుకుని గాజువాక పిఎస్ కు తరలిస్తున్న సిటీఎఫ్ పోలీసులు. చోడవరం, పి.ఎస్.పేట గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువ ఎప్పుడో విముక్తి

## అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని వైనం!

### శ్రద్ధ చూపనీ నాయకులు



విశాఖపట్నం (ప్రజాపాలన) : చోడవరం మండలం పి ఎస్ పేట గ్రామంలో ఎస్సీ కాలనీలో మురుకు కాలువ ఉంది. మురుగు కాలువ ఉండడంవల్ల ఆ చుట్టుపక్కల ఉన్న కుటుంబాలకు జ్వరాలు, అనేకమైన వ్యాధులతో బాధపడుతున్నారు. ఎన్ని సార్లు చెప్పిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ కాలువ ఆరు సంవత్సరాల నుండి ఉంది. చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు అనేకమైన వ్యాధులు, వస్తున్నాయి డాక్టర్ దగ్గరికి వెళుతున్నారు, నయము అవుతున్నాయి, మరలా వ్యాధులు వస్తున్నాయి, మరల డాక్టర్ దగ్గరికి వెళుతున్నారు, కాలువ కింద కాంగ్రాటు వేయడం వల్ల నీరు ఇంకటము లేదు.మరియు పక్కనే అంగన్వాడి ఉంది, చిన్న పిల్లలు ఆ మురుకు కాలువ పక్కన నుండి వెళుతున్నారు, ఆ మురికి కాలువలో చిన్నపిల్లలు చాలా సార్లు పడ్డారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులును, గ్రామపంచాయతీ వారు ని వెంటనే చర్యలు తీసుకోవాలి. చరియ్యాలు తీసుకోలేని ఎడల మా సంఘం కలెక్టర్ దగ్గరికి వెళ్లి ధర్నా చేస్తాము అని హెచ్చరిస్తున్నారు. కాలువ ను వెంటనే తొలగించాలి.

## ఎమ్మెల్యే తనయుడు తిప్పల వంశీ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



పెద గంట్యాడ (ప్రజాపాలన) : 64 వ వార్డు వెంకన్నపాలెం గ్రామంలో పైడితల్లమ్మ గుడి ఆవరణలో వార్డు వైసీపీ అభ్యర్థి ధర్మాల శ్రీను ఆధ్వర్యంలో వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు తిప్పల వంశీ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ధర్మాల శ్రీను మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు మరియు 74 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి తిప్పల వంశీ రెడ్డి తమ్ముడుకి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు అని అన్నారు.. అలాగే తన పుట్టిన ఊరు వెంకన్నపాలెం గ్రామంలో వారు ఏ కార్యక్రమం తలపెట్టినా పైడితల్లి అమ్మ వారిని దర్శించుకుని కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.. అలాగే గతంలో కూడా ఎమ్మెల్యే నాగిరెడ్డి గారు నామినేషన్ వేసే ముందు అమ్మవారిని దర్శించుకునే నామినేషన్ వేస్తారని... అలాగే తమ్ముడు దేవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కూడా ఇక్కడే జరుపుకోవడం జరిగింది అని ఆయన కొనియాడారుఈ కార్యక్రమంలో గొడ్డు కన్నారావు. సంపంగి ఈశ్వరరావు. పితాని అన్నవరం. తిప్పల గోపిరెడ్డి. పులి సోమిరెడ్డి. సారిపల్లి అప్పారావు. పల్లె టి పెంటయ్య. నాగోతి మధు. వాసు. వెంకట్. కోరాడ కుమార్. మద్ది ప్రసాద్ రెడ్డి. సింహాచలం. చిన్న .మాధవ. బాలు. సూర్యనారాయణ. చీకటి పెద్ద బంగారి. డి ఎల్ బి నాగరాజు. కదిరి సత్తయ్య. కదిరి దుర్గారావు. గంటి పిల్లి అమ్మోరు సలీం తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తిప్పల వంశీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం!



గాజువాక (ప్రజాపాలన) : పెద గంట్యాడ మండలం 76 వ వార్డులో నడుపూరు రామాలయం వద్ద వై ఎస్ ఆర్ సి పి అభ్యర్థి దొడ్డి రమణ ఆధ్వర్యంలో ఈరోజు వైసిపి విద్యా విభాగం అధ్యక్షులు వంశీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వంశీ రెడ్డి విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు కంటి ఆపరేషన్ కి వచ్చిన వారికి పండ్లు అవసరమైన మందులు ఉచితముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు నక్క వెంకటరమణ ,తాటికొండ జగదీష్, పిట్ట రెడ్డి, తాటికొండ అచ్యుత్, సోషల్ మీడియా అధ్యక్షులు జంపగి విజయ్ కుమార్, అండిబోయిన సన్నీ,వార చైతన్య, మేడి శెట్టి లలిత, పైడ్రాజు. నల్లం వరలక్ష్మి. వాడపల్లి మంగ. ముమ్మిడివరం నరసింహ మూర్తి.పీత గురుమూర్తి. దీని శెట్టి చిన్నారావు. ప్రసాద్ యాదవ్. వియ్యపు శేఖర్. పంచదార్ల ప్రసాద్.బొగ వాసు. పంచదార్ల రమేష్. బలరాం. బాబురావు. బొత్స వాసు. ఆర్పి శాంతి,వాలంటరి రామజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అప్పటికీ ఇప్పటికీ భూమిక అంతే!



భూమిక .. వెండితెరపై నాజూకు సౌందర్యానికి నమూనా. లేత తమలపాకు వంటి అందానికి ఆనవాలు. కలువ మొగ్గల్లాంటి కళ్లు .. చెర్రీ పళ్లు పేర్చినట్టుండే పెదాలు .. పూతరేకులాంటి నాసిక .. వెన్నముద్దవంటి చిన్ని గెడ్డం .. భూమికకు ప్రత్యేక ఆకర్షణ. వేయి పున్నమిలా వెన్నెల ఒక్కసారిగా కురిసిన అనుభూతికి గురిచేసే భూమిక నవ్వు .. కుర్రకారు మనసు తెరపై మెరుస్తూనే ఉంటుంది. ఆమె చిలిపి చూపుల ధారలో పడుచు మనసు తడుస్తూనే ఉంటుంది. సాధారణంగా అందం .. అల్లరి కవల పిల్లల మాదిరిగా కనిపిస్తూ ఉంటాయి. కానీ భూమిక విషయంలో మాత్రం అలా జరగలేదనే చెప్పాలి. కెరియర్ మొదటి నుంచి కూడా అవకాశాల విషయంలో కథలు .. పాత్రల ఎంపిక విషయంలో తొందరపాటు కనిపించదు. ఆమె అందం.. అభినయం.. హుందాతనంతో కలిసి కనిపిస్తాయి. ఆమె ఎంచుకునే పాత్రలు కూడా ఆమె వ్యక్తిత్వానికి దగ్గరగానే అనిపిస్తాయి. భూమిక కెరియర్లో చెప్పుకోదగిన చిత్రాల జాబితాలో 'ఖుషీ' .. 'ఒక్కడు' ప్రత్యేకమైన స్థానంలో నిలుస్తాయి. ఈ రెండు సినిమాల్లో ఆమె కడిగిన ముత్యంలా .. తొడిగిన పగడంలా కనిపిస్తుంది. ఆమె గ్లామర్ పై గ్రంథమే రాయవచ్చుననిపిస్తుంది. పంచదారతో చేసిన పల్చని పూతరేకులా తెరపై జారిపోయే ఈ అమ్మాయిని చూసి కుర్రాళ్లకు కుదురులేకుండా పోయింది. ఆ తరువాత తనచుట్టూ తిరిగే కథతో 'మిస్సమ్మ' చిత్రంలోను మెప్పించింది. ఈ పాత్ర కూడా ఆమె హుందాతనానికి అద్దం పడుతూ హృదయానికి దగ్గరగా వెళుతుంది. నాయిక ప్రాధాన్యం కలిగిన పాత్రలను భూమిక మోయగలదనే విషయాన్ని ఆమె చాలా తక్కువ కాలంలోనే నిరూపించింది. భూమిక అంగీకరించిందంటే ఆ కథలో బలం .. ఆ పాత్రలో వైవిధ్యం ఉంటుందనే నమ్మకాన్ని అభిమానులకు కలిగించింది. ఆమె నటనలో ఎక్కడా 'అతి' కనిపించదు .. పాత్ర చుట్టూ కూడా ఒక పరిధిని గీసుకుని అది దాటకుండా ఆమె తన అభినయంలో సహజత్వాన్ని ఆవిష్కరిస్తుంది. అందుకు ఉదాహరణంగా 'అనసూయ' సినిమాను చెప్పుకోవచ్చు. 'సైకో' నుంచి తప్పించుకునే పాత్రలో ఆమె చేసిన హావభావ విన్యాసం .. అసమానమైన ఆమె అభినయానికి కొలమానం అని చెప్పాలి. జయాపజయాలకు ఆమె ఎప్పుడూ అతీతంగానే వ్యవహరించింది. అలాగే హీరోయిన్ నుంచి క్యారెక్టర్ ఆర్టిస్ట్గా కూడా ఆమె అంతే తేలికగా టర్న్ తీసుకుంది. ఆమె సాధించిన పరిణతికి ఇది ఒక నిదర్శనంగా చెప్పుకోవచ్చు. కథానాయికగా భూమికకు గల క్రేజ్ లో మార్పు వచ్చి ఉండవచ్చు .. ఆమె గ్లామర్ లో మార్పు వచ్చి ఉండవచ్చు .. ఆమె తీసుకునే పారితోషికంలో మార్పు వచ్చి ఉండవచ్చు. కానీ పాత్రల ఎంపిక విషయంలో మాత్రం ఆమె నిర్ణయం మారలేదు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలు .. ముఖ్యమైన పాత్రలు .. తన హుందాతనం తగ్గని పాత్రలను మాత్రమే ఎంచుకుంటూ వెళుతోంది. భూమిక ఏమీ మారలేదు .. అప్పటికీ ఇప్పటికీ అలాగే ఉంది అనే ప్రశంసలను అందుకుంటోంది. 'మిడిల్ క్లాస్ అబ్బాయి' సినిమాలో నానీకి 'వదిన' పాత్ర .. 'సవ్యసాచి' సినిమాలో చైతూకి 'అక్క' పాత్ర అందుకు నిదర్శనంగా .. నిర్వచనంగా నిలుస్తున్నాయి. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఆమెకి వరుస అవకాశాలు వస్తూనే ఉన్నాయి .. అయితే వాటిలో తనకి బాగా నచ్చినవాటినే ఆమె అంగీకరిస్తోంది. కొన్ని తమిళ సినిమాలకి .. మరికొన్ని తెలుగు సినిమాలకి ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలుగులో గోపీచంద్ హీరోగా చేస్తున్న 'సీటీమార్' సినిమాలోనూ ఆమె ఒక కీలకమైన పాత్రను చేస్తోంది. ఈ పాత్ర కూడా ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అవుతుందని అంటున్నారు. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక తమిళంలో ఉదయనిధి స్టాలిన్ కథానాయకుడిగా చేస్తున్న 'కన్నై నంబతే' అనే సినిమాలోను ఒక విభిన్నమైన పాత్రను చేస్తోంది. అందం .. అభినయం కలిగిన కథానాయికలు చాలామందే ఉన్నారు. కానీ ఆ రెండింటికీ ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని జోడించి కెరియర్ ను నడిపించే నాయికగా మాత్రం ఒక్క భూమికనే కనిపిస్తుంది. పారితోషికం గురించి కాకుండా పాత్రను గురించి మాత్రమే ఆలోచించి అడుగుముందుకు వేసే భూమికను ఎవరు మాత్రం అభినందించకుండా ఉండగలరు?

## హాట్ యాంకర్ సిల్క్ స్మితగా డర్టీపిక్చర్‌కి సిద్ధమా?



రంగస్థలం రంగమ్మత్తగా కుర్రకారు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది హాట్ యాంకర్ అనసూయ. జబర్దస్త్ యాంకర్ గా తనకు దక్కిన పాపులారిటీని అనసూయ ఎక్కడా మిస్ యూజ్ చేయలేదు. సోగ్గాడే చిన్ని నాయనా మొదలు వరసగా పలు క్రేజీ చిత్రాలకు సంతకం చేసిన అనసూయ వెండితెర అభినయంలో వెనుతిరిగి చూసిందే లేదు. వైయస్సార్ బయోపిక్ యాత్రలోనూ కీలక పాత్రను పోషించిన అనసూయ కథనం చిత్రంలో ప్రధాన పాత్రధారిగా నటించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం పలు క్రేజీ చిత్రాల్లో అనసూయ నటిస్తోంది. ఈసారి కాస్తంత హాట్ కంటెంట్ తో యువ హృదయాల్లో బౌన్సర్ వేసేందుకు అనసూయ రెడీ అవుతుండడంతో ఇటు తెలుగు ప్రేక్షకులు అటు తమిళ ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. ఇంతకీ ఏ సినిమా అది ఎలాంటి పాత్రలో అంటే వివరాల్లోకి వెళ్లాలి. ఏలూరుకు చెందిన విజయలక్ష్మి అలియాస్ సిల్క్ స్మితగా బోల్డ్ పాత్రలో సర్ ప్రైజ్ ఏయబోతోంది అనసూయ. తాజాగా అందుకు సంబంధించిన గెటప్ ని సోషల్ మీడియాల్లో తనే స్వయంగా రివీల్ చేయడంతో బోయ్స్‌లో అది కాస్తా వైరల్‌గా మారింది. అనసూయను నెవ్వర్ బిఫోర్ హాట్ అవతార్‌లో చూడబోతున్నామన్న ఉత్సాహం అభిమానుల్లో నెలకొంది. ఇక ఇటీవలే తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి సినిమాకి కమిటైన అనసూయ ఆ చిత్రంలో ఎలాంటి పాత్రలో నటిస్తున్నారో వెల్లడించకపోవడంతో దీనిపై బోలెడంత సస్పెన్స్ నెలకొంది. తాజా ఫోటోల్ని బట్టి ఇది సౌత్ ఐటెమ్ గాళ్ సిల్క్ స్మిత పాత్ర అని గెస్ చేస్తున్నారు. అయితే దీనిపై అనసూయ అధికారికంగా ఏదీ చెప్పలేదు. రంగమ్మత్త కెరీర్ లో మరో ఛాలెంజింగ్ రోల్ చేస్తోందని మాత్రం అభిమానులకు అర్థమవుతోంది. తమిళ సినిమా ఆన్ లొకేషన్ రిలాక్స్ డ్ గా కుర్చీలో కూచుని ఫోన్ లో తథేకంగా చూస్తున్న అనసూయ ఫోటో ఒకటి వైరల్ గా మారింది. ఒకవేళ సిల్క్ పాత్రనే అయితే ది డర్టీ పిక్చర్ లో విద్యాబాలన్ ని మించి చెలరేగుతుందనడంలో ఎలాంటి సందేహమేం లేదు. దాదాపు 200పైగా తెలుగు- తమిళ- మళయాళ- కన్నడ చిత్రాలలో నటించిన సిల్క్ స్మిత.. అనేక సినిమాలలో ప్రత్యేక గీతాల్లో నర్తించింది. శృంగార రస నృత్యాలతో రంజింపజేయడం లో సిల్కుని కొట్టేవాళ్లే లేరన్న గుర్తింపు దక్కింది. హాటెస్ట్ బోల్డెస్ట్ స్టార్ గా అవతరించిన సిల్క్ స్మిత కథతో బాలీవుడ్ నిర్మాతలు కాసులు కొల్లగొట్టారు. అయితే సౌత్ లో మాత్రం సిల్క్ జీవితకథను సినిమాగా తీసే ప్రయత్నం చేయకపోవడం చర్చనీయాంశమైంది. సేతుపతి ఈసారి అలాంటి ప్రయత్నం చేస్తున్నారా? అన్న చర్చా సాగుతోంది. ఈ సినిమాతో పాటు రవితేజ 'ఖిలాడి'.. కృష్ణవంశీ 'రంగమార్తాండ' చిత్రాల్లోనూ అనసూయ నటిస్తోంది. అనసూయ ప్రధాన పాత్రలో 'థ్యాంక్యూ బ్రదర్' త్వరలో విడుదల కానుంది.

# నిహారిక పెళ్లి.. ఆ ఇద్దరేనా బుట్ట బొమ్మలు?



ఉదయ్ పూర్ ప్యాలెస్ లో మెగా డెస్టినేషన్ వెడ్డింగ్ ఈవెంట్ కి సంబంధించిన ప్రతిదీ గూగుల్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ పెళ్లి వేడుక నుంచి ఇప్పటికే ఫోటోలు వీడియోలు అంతర్జాలాన్ని షేక్ చేస్తున్నాయి. నిహారిక- చైతన్య జంట వివాహం మరి కొద్ది గంటల్లోనే జరగనుంది. ఈ వేడుకలో అతిథుల్ని పరిశీలిస్తే .. ఇందులో మెగా కుటుంబ హీరోలంతా కనిపిస్తున్నారు. కేవలం మెగా ఫ్యామిలీ సభ్యులు మినహా ఇండస్ట్రీ నుంచి ఇతరులు ఎవరూ కనిపించలేదు. అలాగే వరుడి తరపు బంధువులు ఉన్నారు. అయితే ఈ వేడుకకు ఎంతమంది అతిథులు విచ్చేస్తున్నారు? అంటే కోవిడ్ నిబంధనల వల్ల కేవలం 100 మంది అతిథులు మాత్రమే హాజరవుతున్నారని తెలిసింది. మెగా బ్రదర్ నాగబాబుకు అత్యంత సన్నిహితులు.. మెగాస్టార్ స్వయంగా ఆహ్వానించిన కొందరు మాత్రమే విచ్చేస్తుండగా.. నిహారిక తరపున ఎవరు విచ్చేశారు? అంటే.. తన స్నేహితులు మాత్రమే అటెండయ్యారట. ఇక కథానాయికల సందడి లేదా? అంటే... ఓ ఇద్దరు హీరోయిన్లు ఈ వేదిక వద్ద ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆ ఇద్దరు ఎవరు అంటే తెలుగమ్మాయి రీతు వర్మ.. హైదరాబాద్ లోనే సెటిలైన ఉత్తరాది బ్యూటీ లావణ్య త్రిపాఠి. ఆ ఇద్దరిలో రీతు తొలి నుంచి ఫ్రెండ్. లావణ్య రెగ్యులర్ జిమ్ క్లాస్ మేట్. అందుకే ఆ ఇద్దరికి మాత్రమే ఆహ్వానం అందిందట. మెగా ఆహ్వానం తమకు మాత్రమే అందినందుకు ఆ ఇద్దరి మోములో ఆనందం కొట్టొచ్చినట్టే కనిపిస్తోంది. ఇక ఇతర ఇండస్ట్ర సభ్యులు స్నేహితులు ఈ వేడుకకు రారా? అంటే పెళ్లి అయిన అనంతరం హైదరాబాద్ లో రిసెప్షన్ కి వీరిని ఆహ్వానిస్తారట. అది కూడా పరిమిత సభ్యులకు మాత్రమే. ఎందుకంటే కోవిడ్ నియమనిబంధనలతో ఆటంకం ఉండడం వల్ల ఎక్కువ మందిని ఆహ్వానించడం లేదని తెలిసింది. రితు వర్మ పెళ్లి చూపులు సహా పలు చిత్రాల్లో నటించింది. తమిళంలోనూ పెద్ద స్టార్ గా ఎదుగుతోంది. లావణ్య త్రిపాఠి వరుణ్ తేజ్ సరసన మిస్టర్‌లో నటించింది. సాయి తేజ్ సరసన ఇంటెలిజెంట్‌లో నటించింది.

## సతీమణిపై బన్నికి ఎంత ప్రేమంటే..!?



నిహారిక పెళ్లి సందడి ప్రస్తుతం సంచలనంగా మారింది. ఈ వేడుకలో మెగా హీరోలంతా కుటుంబ సమేతంగా హాజరయ్యారు. బన్ని-స్నేహారెడ్డి.. చరణ్ - ఉపాసన జంటలు ఈ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెళ్లి సందడికి సంబంధించిన ఫోటోలు వీడియోలు అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకెళుతున్నాయి. ఇక బన్ని అయితే తన సతీమణి డిజైనర్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఫన్నీ కామెంట్లతో హాట్ టాపిక్ గా మారారు. ప్రతిసారీ బన్నీ టైమింగ్ ఫన్ అభిమానుల్ని ఆకర్షిస్తున్నాయి. స్నేహా ఫోటోను షేర్ చేస్తూ బన్నీ ఇదివరకూ రకరకాల వ్యాఖ్యల్ని జోడించారు. ప్రత్యేక విమానంలో వస్తున్నప్పుడు స్నేహ ఫోటోకి క్యూటీ అని వ్యాఖ్యను జోడించారు. స్నేహారెడ్డి కోపంగా అలకతో కనిపిస్తున్న ఫోటోకి శ్రీమతి ఇచ్చిన పోజు క్యూట్ అన్న వ్యాఖ్యను టైమింగ్ తో జోడించారు. తాజాగా బన్నీ మరోసారి తన శ్రీమతి ఫోటోని షేర్ చేసి ఆసక్తికర వ్యాఖ్యను జోడించారు. అమిత్ అగర్వాల్ డిజైన్ చేసిన దుస్తుల్లో స్నేహా కుందనపు బొమ్మను తలపించగా.. హర్మన్ కౌర్ స్టైలింగ్ చేసిన ఫోటో షేర్ చేశారు. ఇందులో స్నేహ ఫోటోకి బన్నీ హాట్ అంటూ వ్యాఖ్యను జోడించాడు. బన్ని-స్నేహ జంట ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో అభిమానులు వాటిని వైరల్ చేస్తున్నారు.

# నా మాటే శాసనం.. క్వీన్ శివగామి సీక్వెల్‌కి రెడీ



బాహుబలిలో రమ్యకృష్ణ పోషించిన శివగామి పాత్ర ఆమెకు దేశ వ్యాప్తంగా మంచి పాపులారిటీని తెచ్చిపెట్టింది. నా మాటే శాసనం అంటూ రమ్యకృష్ణ పలికించిన అభినయం దేశం మొత్తాన్ని మంత్రముగ్ధులను చేసింది. అత్యున్నత ప్రతిభావంతులైన రమ్య కృష్ణకు ఛాలెంజింగ్ రోల్స్ ఒక కేక్ వాక్ లాంటివి అని మరోసారి రుజువు చేసింది. నరసింహాలో నీలాంబరి పాత్ర .. అటుపై బాహుబలిలో పోషించిన శివగామి పాత్ర తరువాత రమ్యకృష్ణ మరో ఛాలెంజింగ్ పాత్రలో కనిపించారు. అదే తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితగా అసమాన అభినయం. అమ్మ జయలలిత జీవిత కథ ఆధారంగా గౌతమ్ మీనన్ రూపొందించిన వెబ్ సిరీస్ 'క్వీన్' యువతరంలో హాట్ టాపిక్ అయ్యింది. టైటిల్ పాత్రలో సీనియర్ నటి రమ్యకృష్ణ పలికించిన అభినయానికి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆసియా అకాడమీ క్రియేటివ్ అవార్డ్స్ లో 'బెస్ట్ ఒరిజిల్ ప్రోగ్రాం'గా అవార్డుని దక్కించుకుంది. ఈ నేపథ్యంలో తను నటించిన తొలి వెబ్ సిరీస్ కు అరుదైన గౌరవం దక్కడంతో రెండవ సీజన్లో నటించడానికి తాను సిద్ధంగా వున్నానని చెబుతోంది రమ్య కృష్ణ. 'క్వీన్' రమ్య కృష్ణ నటించిన మొట్ట మొదటి వెబ్ సిరీస్ ఇది. వెబ్ వరల్డ్ లో ఈ సిరీస్ పెద్ద విజయాన్ని సాధించింది. జయలలిత పాత్రలో ఆమె నటనకు ప్రశంసలు లభించడంతో రెండవ సీజన్ పై భారీ అంచనాలున్నాయి. ఈ సిరీస్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం వుందని తెలిసింది.

## ఆనందంగా ఉన్నట్లుగా చెప్పి అంతలోనే ఆత్మహత్య!

తమిళ బుల్లి తెర నటి విజే చిత్ర ఆత్మహత్య విషయం తెలిసిందే. ఆమె ఆత్మహత్యకు సంబంధించి ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా ఉంది. ఆత్మహత్యకు రెండు మూడు గంటల ముందు వరకు షూటింగ్ లో పాల్గొంది. లేట్ నైట్ వరకు షూటింగ్ లో పాల్గొన్న చిత్ర షూటింగ్ పూర్తి అయిన తర్వాత అంటే చనిపోవడానికి కాసేపు ముందు ఇన్ స్టా గ్రామ్ లో ఈ ఫొటోను షేర్ చేసింది. ఈ ఫొటోతో పాటు చాలా ఆనందంగా ఉన్నాను అంటూ ఈమోజీని షేర్ చేసింది. ఆ ఫొటోలో కూడా చిత్ర చాలా ఆనందంగా ఉన్నట్లుగా అనిపించింది. ఫొటోకు భారీ ఎత్తున రెస్పాన్స్ వచ్చింది. చాలా అందంగా ఉన్నారని.. ఆనందంగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. ఫొటో ట్రెండ్ అవుతున్న సమయంలోనే ఆమె చనిపోయినట్లుగా వార్త రావడం అందరికి షాక్ ఇచ్చినట్లయ్యింది. హెూటల్ లో తనకు కాబోయే భర్తతో దిగిన చిత్ర రూంకు వెళ్లింది. ఎన్ని సార్లు పిలిచినా రాకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు తెలియజేయడంతో వారు వచ్చి రూంను ఓపెన్ చేశారు. రూంలో ఆత్మహత్య చేసుకుని చిత్ర ఉన్నారు. అందమైన ఫొటోను చివరి సారి షేర్ చేసి ఆపై ఆత్మహత్య చేసుకున్న చిత్ర విషయం ఒక మిస్టరీగా ఉంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com